www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 79 | శనివారం | 11, జనవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## సంక్రాంతి సందర్భంగా పెరిగిన వాహనాల రద్దీ

- సంక్రాంతికి బయలుదేరిన ఆంధ్ర ప్రజలు
- ప్రజలకు మొదలైన ట్రాఫిక్ కష్టాలు

చౌటుప్పల్ జనవరి 10 (వార్తా వేదిక సూర్య): సంక్రాంతి సందర్భంగా హైదరాబాదు నుండి విజయవాడ వైపు ఆది వారం వాహనాల రద్దీ పెరిగింది. సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ నుండి విజయవాడకు చాలా మంది ప్రజలు శుక్రవారం పండుగకు బయలుదేరారు. దీంతో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శుక్రవారం సాయంత్రం జాతీయ రహదారి వాహనాలతో రద్దీగా మారింది. పండుగ సందర్భంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు

మిగతా 2లో..

## కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

- ఫార్ములా రేస్ కేసులో నిధులు ఎందుకు బదలాయించారు
- 700 కోట్లు ఎ క్కడ లాభాలు వచ్చాయో కెటిఆర్ చెప్పగలడా
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు



కరీంనగర్,జనవరి10(వార్త వేదిక సూర్య): ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ అయితే ఆందో ళనలు ఎందుకు చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడా అని ప్రశ్నించారు. అందుకోసం ఏమైనా జైలుకు వెళతారా అని నిలదీస్తూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సర్కార్ సొమ్మును అక్రమంగా కట్టబెట్టి పైగా అడ్డగోలుగా మాట్లాడతవా అని కేటీఆర్ పై సీరియస్ అయ్యారు. కేబినెట్ ఆమోదం లేకుండా విదేశీ కంపెనీకి అంత అర్జెంట్‌గా 55 కోట్లు విడుదల చేయాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. ఫార్ములా ఈ రేస్‌తో ప్రభుత్వానికి రూ.700 కోట్లు లాభం వచ్చిందని కేటీఆర్ అంటున్నారు.. మరీ ఆ లాభాలు ఎక్కడ వచ్చాయో చూపించాలని డిమాండ్ చేశారు. లొట్టపీసు సీఎం, లొట్ట పీసు ప్రభుత్వం అని కేటీఆర్ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నా.. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నారు..? ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌ను అడ్డగోలుగా తిడుతున్నా

మిగతా 2లో..



## క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే

- అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దు
- భూమి లేని వ్యవసాయ కూలీలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా
- తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలి
- కొంతమంది ఆఫీసులలో కూర్చునే పనిచేయాలని భావిస్తున్నారు
- ఇంచార్జ్ మినిస్టర్ ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలి
- ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా హాస్టల్స్ విజిట్ చేసి రాత్రి బస చేయాలి
- జనవరి 26 తరువాత నేను ఆకస్మిక తనిఖీలు చేస్తా
- కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన కులగణన సర్వే 96 శాతం పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్లకు అభినందనలు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లే. కలెక్టర్ల పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం. కలెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చాం. కానీ కొంతమంది ఇంకా ఆఫీసులలో కూర్చునే పనిచేయాలని భావిస్తున్నారు.

మిగతా 2లో..

## అధికారిక ఉత్సవంగా కొమురం భీమ్ వర్ధంతి, జయంతి

- ఆదివాసీల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్
- పెండింగ్ ఓవర్సీస్ స్కాలర్ షిప్స్ ను క్లియర్ చేయాలి
- వ్యవసాయ బోర్లకు సోలార్ పంపుసెట్లు ఉచితం
- ఆదివాసీ సంఘాలు, ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఆదివాసీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఆదివాసీ సంఘాల నేతలు
- ఆదివాసీల విద్య, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎంను కోరిన ఆదివాసీ సంఘాలు.
- ఆదివాసీ ప్రాంతాల్లో రోడ్డు రవాణా, సాగు, తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని సీఎంకు విన్నవించిన ఆదివాసీలు



హైదరాబాద్,జనవరి 10 (వార్తా వేదిక సూర్య): నేను పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పుడు మొట్ట మొదటి సభ ఇంద్రవెల్లిలోనే పెట్టాం. ఇంద్రవెల్లి అమరుల స్థూపాన్ని స్మృతి వనంగా మార్చాలని, అమరుల కుటుంబాలకు ఇండ్లుమంజూరు చేయాలని చర్చించుకున్నాం. అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పూర్తి చేసుకున్నాం. రాజకీయంగానూ ఆదివాసీలకు న్యాయం చేస్తూ ముందుకు వెళుతున్నాం.

ఆదివాసీలు విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నాం. కొమురం భీమ్ వర్ధంతి, జయంతులను అధికారిక ఉత్సవంగా నిర్వహించాలని అధికారులను ఆదేశిస్తున్నా. ఆదివాసీల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక సదుపాయాలను వెంటనే మంజూరు చేస్తున్నాం. ఆదివాసీల మాతృ భాషలో విద్యను అందించే అంశాన్ని అధ్యయనం చేయండి. విదేశాల్లో చదువుకునే ఆదివాసీ విద్యార్థులకు సంబంధించి పెండింగ్ ఓవర్సీస్ స్కాలర్ షిప్స్ ను క్లియర్ చేయాలని అధికారులకు సూచించిన సీఎం మంజూరైన బీఈడీ కళాశాలకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోండి. ఆదివాసీ గూడాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం. ఆదివాసీ రాయి సెంటర్లకు భవనాలు నిర్మించేందుకు అధ్యయనం

మిగతా 2లో..

## పోలీసులకు సంక్రాంతి కానుక

- 187మందికి ఎస్ఐలుగా ప్రమోషన్





హైదరాబాద్,జనవరి10(వార్త వేదిక సూర్య): కానిస్టేబుల్స్‌కు తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి కానుక ప్రకటించింది. 1989, 1990 బ్యాచ్ లో ఎంపికైన పోలీస్ కానిస్టేబుల్స్‌కు ప్రభుత్వం ప్రమోషన్ కల్పించింది. హైదరాబాద్ రీజియన్లోని 187 ఎఎస్‌లకు ఎస్ఐ గా ప్రమోషన్ కల్పించింది. ఈ మేరకు డిజిపి జితేందర్‌ఆదేశాలతో ప్రమోషన్లు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రీ ప్రమోషనల్ ట్రైనింగ్ పూర్తి చేసిన రోజునే ప్రమోషన్స్ ఇవ్వడంతో సిబ్బందిలో ఆనందోత్స వాలతో సంబరాలు చేసుకుంటు న్నారు. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో పోలీస్ డిపార్ట్ మెంట్‌ను పెద్దగా పట్టించుకోలేదు. కానిస్టేబుళ్ల ప్రమోషన్స్‌ను నిర్లక్ష్యం చేసింది. కోర్టుల్లో కేసులున్నాయంటూ ప్రమోషన్లు ఆపేసింది. ఇతర డిపార్టమెంట్లలో తమతో పాటు జాయిన్ వారు పెద్ద పొజిషన్‌లో ఉండగా.. తాము మాత్రం ఎక్కడికక్కడే మిగిలిపోవాల్సివచ్చిందని కానిస్టేబుల్స్ బాధ పడేవారు. ఈ క్రమంలో 187 మందికి ప్రమోషన్ కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం.



## రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల

- తెలంగాణకు రూ.3,637, ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు

న్యూఢిల్లీ,జనవరి10(వార్త వేదిక సూర్య): దేశంలోని వివిధ రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త చెప్పింది. పన్నుల్లో వాటా కింద తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు నిధులను విడుదల చ ఏసింది. దేశంలోని 28 రాష్ట్రాలు/యూటీలకు కలిపి జనవరి నెలకు మొత్తం రూ.1,73,030 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో తెలంగాణకు రూ.3,637 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు ఇచ్చింది. మూలధన వ్యయం, అభివృద్ధి, సంక్షేమానికి నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొంది. కాగా.. గత నెల(డిసెంబర్)లో రూ. 89,086 కోట్లను పన్నుల్లో వాటా కింద రాష్ట్రాలకు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.

## చైనా తరహాలో క్లస్టర్లు

- కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్
- అవుటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు
- ఎక్కువ మంది విద్యార్థుల్లో స్కిల్ ఉండటం లేదు
- కార్పస్ ఫండ్ కోసం సీఐఐ ప్రతినిధులు మద్దతు ఇవ్వాలి
- సీఐఐ ప్రతినిధుల ముఖాముఖిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాం. చంద్ర మండలానికి వెళ్తున్నాం. కానీ భూమిపైన ఎలా ఉండాలో మాత్రం

మిగతా 2లో..



## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): తెలంగాణలో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్ని కలకు పోటీచేసే అభ్యర్థులను బీజేపీ ప్రకటించింది. రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్ర ఎమ్మెల్సీ స్థానాలకు అభ్య ర్థులను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శుక్రవారం ప్రకటించారు. నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పులి సరోత్తం రెడ్డి, కరీంనగర్-నిజామాబాద్- ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మల్కా కొమరయ్య (ఢిల్లీ పబ్లిక్ స్కూల్) కరీంనగర్- నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ పట్టభద్ర అభ్యర్థిగా సి.అంజిరెడ్డిని ప్రకటించారు.

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి



## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- హైదరాబాద్ అంటే టాలెంట్ సిటీ.. టెక్ సిటీ
- అత్యంత అనుకూల పరిస్థితులు ఇక్కడున్నాయి
- పారిశ్రామికవేత్తలను కోరిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

రాయదుర్గం,(వార్త వేదిక సూర్య): ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు అత్యంత అనుకూల పరిస్థితులున్నాయని, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. అలా ముందుకొచ్చే వారికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తుందన్నారు. శుక్రవారం రాయదుర్గంలో ఆరిక్ట్ గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

పరిశ్రమలకు నైపుణ్యమున్న మానవ వనరులు అవసరం. ప్రభుత్వం ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో నైపుణ్యమున్న మానవ వనరులకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ నిలవబోతుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు' అని వివరించారు. 'సుపరిపాలన అంటే మెరుగైన పౌర సేవలు ప్రజల ముంగిటకు చేర్చడం.

మిగతా 2లో..

## రాష్ట్ర ప్రజలందరికీ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు

**ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

చౌటుప్పల్,జనవరి 10(వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోమటి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండలం లోని దేవలమ్మ నాగారంలోని ఆది మహా విష్ణు దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి - లక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్వంతో స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణ మండపంలో నిర్వహించిన స్వామివారి

మిగతా 2లో..





## నేటి నుంచి సంక్రాంతి సెలవులు

- మళ్లీ 18వ తేదీన తెరుచుకోనున్న బడి తలుపులు



హైదరాబాద్,జనవరి10(వార్త వేదిక సూర్య): తెలంగాణలో సంక్రాంతి పండుగ హడావుడి మొదలైంది. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఎందుకంటే రేపట్నుంచి స్కూళ్లకు సంక్రాంతి సెలవులు కాబట్టి. స్కూల్ విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై పాఠశాలలకు వెళ్లారు. రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలలకు జనవరి 11 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. 18వ తేదీన పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఇక జూనియర్ కాలేజీలకు జనవరి 11 నుంచి 16 వరకు సెలవులు ప్రకటించారు. 17న పునఃప్రారంభం కానున్నాయి. సెలవు దినాల్లో ఎట్టి పరిస్థితుల్లో కూడా తరగతులు నిర్వహించకూడదని ఇంటర్మీడియట్ బోర్డు ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలను హెచ్చరించింది. ఇంటర్ బోర్డు నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై అసంతృప్తి

- ప్రభుత్వ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని హైకోర్టు ఆదేశం
- గేమ్‌ఛేంజర్‌కు ప్రత్యేక అనుమతులపై విచారణ 24కు వాయిదా



హైదరాబాద్,జనవరి10(వార్త వేదిక సూర్య): గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై హైకోర్టు అసంతృప్తివ్యక్తం చేసింది. ప్రత్యేక ప్రదర్శనల అనుమతిపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది.

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే

మొదటి పేజీ తరువాయి..
సమస్యలు వచ్చినప్పుడు సమర్ధవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది. మీ పని తీరును మరింత మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా గతంలో రైతు పెట్టుబడి సాయం అందించారు. అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దు. క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నాం. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలి.

ఈ నెల 11 నుంచి 15 లోగా పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలి. కలెక్టర్లు ఇందిరమ్మ అర్హుల జాబితాను ఇంచార్జి మినిస్టర్ కు అందించాలి. ఇంచార్జ్ మినిస్టర్ ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలి. జనవరి 26 న అంత్యంత ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేయబోతున్నాం. ఇందుకు సంబంధించి పక డ్బందీగా ఏర్పాట్లు



చేసుకోవాలి. ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుం దని, గొప్పగా పనిచేస్తున్నదన్న నమ్మకం ప్రజలకు కలిగించాలి.

ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా హాస్టల్స్ విజిట్ చేసి రాత్రి బస చేయాలి. మహిళా అధికారులు బాలికల హాస్టల్స్ కు వెళ్లి అక్కడి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపండి. సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోండి.

జనవరి 26 తరువాత నేను ఆకస్మిక తనిఖీలు చేస్తా. నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవు.



### సంక్రాంతి సందర్భంగా
# పెరిగిన వాహనాల రద్దీ

(మొదటి పేజీ తరువాయి)
పడకుండా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా స్పెషల్ బస్సులు నడుపుతున్నారు. విజయవాడ వైపు ఇల్లే ప్రజలు ట్రాఫిక్ కష్టాలు ఉంటాయని ముందుగానే బయలు దేరుతున్నారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చౌటుప్పల్ పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. వాహనాల రద్దీని క్రమ బద్రిం చేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. పంతంగి టోల్ ప్లాజా నిర్వాహకులు వానదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. టోల్ ప్లాజా వద్ద వాహనాలకు ఎక్కువ సమయం పట్టకుండా హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్లే గేట్లు ఓపెన్ చేశారు. వాహన దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టోల్ ప్లాజా నిర్వాహకులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. సంక్రాంతి సందర్భంగా నేటి నుంచి విజయవాడ వైపు వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉంది.

# చైనా తరహాలో క్లస్టర్లు

మొదటి పేజీ తరువాయి..
తెలుసుకోలేకపోతున్నాం. కాలుష్యకారక వాహనాలను అవుటర్ రింగ్ రోడ్డు అవతలికి తరలిస్తున్నాం. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేయించాం. మహిళా సంఘాలతో సోలార్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నాం. 1000 మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి చేసేలా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నాం. హైటెక్ సిటీ పక్కనే మహిళా సంఘాల ఉత్పత్తులను విక్రయించు కునేందుకు మూడున్నర ఎకరాల స్థలంలో స్టాల్స్ ఏర్పాటు చేశాం. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలు ను పెంచాం. మహిళాభివృద్ధి ధ్యేయంగా అడుగులు వేస్తున్నాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా అడుగులు వేస్తున్నాం.గ్రామీణ మహిళల సాధికారత కోసం ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. తెలంగాణలో ఆటో మొబైల్ రంగంపై ప్రత్యేక దృష్టి సారించాం. మచిలీపట్నం పోర్ట్ ను అనుసంధానం చేస్తు రోడ్డు, రైలు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నాం. రీజనల్ రింగ్ రైల్వే లైన్ మంజూరు చేయాలని ప్రధాని మోదీ ని కోరాం. చైనా తరహాలో క్లస్టర్లు ఏర్పాటు చేస్తాం. అవుటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు నిర్మిస్తాం. తెలంగాణలో ప్రతి యేడాది లక్షా పదివేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారు. ఎక్కువ మంది విద్యార్థుల్లో స్కిల్ ఉండటం లేదు.టాటా గ్రూప్ తో కలిసి 2400 కోట్లతో రాష్ట్రంలోని ఐటీఐ లను ఐటీసీలుగా మారుస్తున్నాం. నైపుణ్యాల పెంపు కోసం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఐఎస్బీ తరహాలో స్కిల్ యూనివర్సిటీ కోసం ఆనంద్ మహీంద్రా చైర్మన్‌గా బోర్డు ఏర్పాటు చేశాం. స్కిల్ యూనివర్సిటీ కార్పస్ ఫండ్ కోసం సీఐఐ ప్రతి నిధులు మద్దతు ఇవ్వాలి.

స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ హబ్ కూడా ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే 50 కోసం ప్రణాళికలు రచిస్తున్నాం.. సీఐఐ ప్రతినిధులు ఎప్పుడైనా వచ్చి నన్ను కలవచ్చు. మా ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుంది.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)
ఈ అంశంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ ముందు వరుసలో ఉంది.

ఎప్పటికప్పుడు ఎమర్జింగ్ టెక్నాలజీస్‌ను వినియో గిస్తూ ప్రజలకు మెరుగైన పౌర సేవలను అందిస్తున్నాం. ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలనుకునే కంపెనీలను మనస్ఫూర్తిగా మాతో కలిసి పనిచేసేందుకు ఆహ్వా నిస్తున్నాం' అని అన్నారు. 'హైదరాబాద్ అంటే టాలెంట్ సిటీ. టెక్ సిటీ,ఇన్నోవేషన్ సిటీ,స్టార్టప్స్‌కు కేరాఫ్ అడ్రస్. ఒక్క సాఫ్ట్ వేర్ రంగంలోనే కాదు ఫార్మా, బయోటెక్ తదితర రంగాల్లోనూ అనేక పరిశ్రమలున్నాయి. అన్ని రకాల పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన మౌళిక సదుపా యాలు, మానవ వనరులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. అందుకే ప్రముఖ కంపెనీలు తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నాయి' అన వివరించారు.'రోజుకో కొత్త టెక్నాలజీ అందుబాటులోకి వస్తుంది. దానితో పాటే సవాళు కూడా వస్తున్నాయి. వాటిపై కూడా ఆవిష్కర్తలు దృష్టి సారించాల్సిన అవసరముంది. ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చి దిద్దుతున్నాం' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్కిట్ సీఈవో రూపేష్ కుమార్, రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి సలహాదారు సాయి కృష్ణ, తెలంగాణ ఐటీ వ్యూహకర్త శ్రీకాంత్ లంక తదితరులు పాల్గొన్నారు.

# అధికారిక ఉత్సవంగా కొమురం భీమ్ వర్ధంతి, జయంతి

(మొదటి పేజీ తరువాయి)
చేసి రిపోర్టు అందించాలి. కేస్లాపూర్ జాతరకు నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలి. ఉద్యమాల్లో ఆదివాసీలపై పెట్టిన కేసులు తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. గోండు భాషలో ప్రాథమిక విద్యను అందించే అంశంపై అధ్య యనం చేసి రిపోర్ట్ అందించాలి. ఐటీడీఏ ప్రాంతాలకు ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలి. జనాభా ప్రాతిపదికన ఇచ్చేందుకు కావాల్సిన చర్యలు తీసుకోవాలి. ఇందిర జలప్రభ ద్వారా ఉచితంగా బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలి. స్పెషల్ డ్రైవ్‌గా తీసుకునేందుకు అవసం`మైన చర్యలు చేపట్టాలి. ఆదివాసీ రైతుల వ్యవసాయ బోర్లకు సోలార్ పంపుసెట్లు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

# రాష్ట్ర ప్రజలందరికీ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)
తిరు కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి లక్ష్మి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు ఈ కళ్యాణ




మహోత్సవానికి చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**చౌటుప్పల్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో కొలువైన శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం నికి వచ్చిన సందర్భంగా పూర్ణ కుంభంతో మంగళ వాయిద్యాలతో వేద పండితులతో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి శుక్రవారం ఘన స్వాగతం పలకడం జరిగింది.తదంతరం శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో వైకుంఠవైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లా డుతూ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని వెంకటేశ్వర స్వామిని మనసారా



కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం నూతన కమిటీ అధ్యక్షుడుగా నాగిళ్ల రామచంద్రం, ప్రధాన కార్యదర్శి ఉదరి శంకర్, సంస్కృతిక కార్యదర్శి ఎలకరాజు మల్లేష్, ఉపాధ్యక్షుడు చింతల ప్రభాకర్ రెడ్డి, ఉదరి శ్యామ్, ఉష్కావుల శ్రీనివాస్, కోశాధికారిగా కానుగు శేఖర్ ముదిరాజ్, సహాయ కార్యదర్శి తూర్పునూరి మల్లేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి తూర్పునూరు నరసింహ, ఆరుట్ల లింగస్వామి, సంస్కృతిక కార్యదర్శి గట్టు పవన్, అనంతుల నరసింహ, నకరకంటి శ్రీశైలం, శివగోని మహేష్, చామకూర రాజయ్య, బడుగు పద్మ, ఉయ్యాల పల్లవి, గౌరవ సలహాదారులు చింతల దామోదర్ రెడ్డి, చిక్క నరసింహ, నాంపల్లి శ్రీనివాస్, బాల్యం వెంకటా చలపతి, దాచేపల్లి రాజు, ధర్మకర్త మండలి బత్తుల శ్రీశైలం, బోయ రామచంద్రం, బడుగు మాణిక్యం, పాలడుగు వెంకన్న, గుజ్జుల సురేందర్ రెడ్డి, దేవాలయ కమిటీ పాలకవర్గాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రమాణ స్వీకరం చేయడం జరిగింది. తనంతరం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, నాయకులు పబ్బు రాజు గౌడ్, , పట్టణ నాయకులు, పంతులు బ్రహ్మశ్రీ సంతోష్ కుమార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు...





# త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు



## వివిధ వేషధారణలో చిన్నారులు పలువురిని ఆకట్టుకున్న సంక్రాంతి వేడుకలు

### భోగిమంటను వెలిగించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

**చౌటుప్పల్ జనవరి 10 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని త్రినీటీ విద్యాసంస్థలు ముందస్తుగా శుక్రవారం పాఠశాలలో భోగి, సంక్రాంతి, కనుమ సందర్భంగా ఘనంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. సంక్రాంతి వేడుకలు చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ వేణు రెడ్డి రాజు ప్రారంభించారు. విద్యార్థులు వివిధ వేషాలయంలో ధరించారు. పలువురిని చాలా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్ర మంలో త్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జని మంజుల మాట్లాడుతూ మనం జరుపుకునే ప్రతి పండగ ప్రకృతితో మమేకమై ఉంటుందని ఈ పండగ సంక్రమణం అనగా మార్పు ప్రకృతిలో జరుగుతున్నందున ఈ మార్పును



మనం ఆహ్లాదకరంగా అనుభవించాలని ఈ చలికాలంలో శరీర ఉష్ణోగ్రత పెంచడానికి భోగి మంటలు ఆటపాటలు ఉష్ణాన్ని ఉద్భవించగలిగే నువ్వులు బెల్లం ఆరగించడం జరుగుతుం దన్నారు చిన్నపిల్లలకు భోగి పండ్లు (రేగి పండ్లు, నువ్వులు, పూలు, బియ్యం ,చెరకు) పరిచయం చేయడానికి వారి తలపై పోస్తాము అని అన్నారు.

ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు గాంధీ గ్లోబల్ ట్రస్ట్ మండల అధ్యక్షురాలు సంధ్య గారు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు ఉన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

(మొదటి పేజీ తరువాయి)
పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేంటని అన్నారు. ఢిల్లీ వెళ్లి కేసీఆర్ కాంగ్రెస్ హై కమాండ్‌కు కప్పం కడుతున్నందుకే రేవంత్ ఏం చేయలేక పోతున్నారా.. అని నిలదీశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని.. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శలు గుప్పించారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలపై, కేసీఆర్ కుటుంబ అవినీతిపై బీజేపీ రాజీలేని పోరు కొనసాగిస్తోందని ఈ సందర్భంగా బండి సంజయ్ స్పష్టం చేశారు.

# సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై అసంతృప్తి

(మొదటి పేజీ తరువాయి)
బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ పరోక్షంగా ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడమేంటని న్యాయస్థానం ప్రశ్నిం చింది. అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తర్వాత తెల్లవారు జామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షిం చాలని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఇకపై బెన్‌ఫిట్‌షోల కు అనుమతించేది లేదని స్పష్టం చేసింది. దిల్ రాజు నేతృత్వంలో సినీ పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలువగా ఇదే విషయాన్ని తేల్చి చెప్పారు సీఎం. ఇదిలా ఉండగా... శంకర్ దర్శకత్వంలో రాంచరణ్ నటించిన గేమ్ చేంజర్ సినిమా టికెట్‌ల ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అర్ధారత్రి ఒంటి గంటకు బెనిఫిట్ షోలకు అనుమతించని ప్రభుత్వం.. తెల్లవారు జామున 4 గంటల నుంచి 6 గంటల షోకు అనుమతి నిస్తూ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల పెంపు, స్పెషల్ షోలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొందరు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్‌ను దాఖలు చేశారు. గురువారం ఈ పిటిషన్‌ను జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి విచారించగా.. గేమ్ చేంజర్ సినిమా స్పెషల్ షోకు అనుమతి ఇవ్వడంపై పిటిషనర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. టికెట్ పెంపుపై ఉత్తర్వులు ఇవ్వకుండా ఆదేశించాలని హైకోర్టును పిటిషనర్ కోరారు. దీనిపై విచారణను శుక్రవారానికి వాయిదా వేసిన కోర్టు.. నేటి విచారణలో ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది.

### సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో
# ఆర్డీవో డైరీ ఆవిష్కరణ

**చౌటుప్పల్ జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలం సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీవో శేఖర్ రెడ్డి డైరీ ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ మండల శాఖ అధ్యక్షులు కానుగు వెంకటయ్య మాట్లాడుతూ వయోవృద్ధులను గౌరవించాలని వారికి ఏదైనా అన్యాయం జరిగితే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆడియోకు వివరించారు. బస్సులలో రైళ్లలో చార్జీలలో రాయితీ ప్రకటించాలని డే కేర్



సెంటర్స్ ఏర్పాటు చేయాలని ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని మండల శాఖ ఆర్డిఓ కోరనైనది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు డాకోజి లక్ష్మీనారాయణ మండల శాఖ అధ్యక్షులు కానుగుల వెంకటయ్య పాల్గొన్నారు.

# చిలుకూరి బాలాజీ దేవస్థానంలో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

## పోటెత్తిన భక్తులు - ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య





**మొయినాబాద్, జనవరి 10 (వార్త వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని చిలుకూరు గ్రామ రెవెన్యూలో ఉన్న చిలుకూరు బాలాజీ దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుకూరు బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ పంతులు మాట్లాడుతూ చిలుకూరులో ఒకటే ద్వారం తూర్పు ద్వారం ఉండడంతో భక్తులందరూ స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారుస్వామివారిని దర్శించుకున్న భక్తులు వైకుంఠ జీవాత్మ, పరమాత్మ, జై మాతి, ఆయుషు, ఐశ్వర్యం ఆ దేవుడు అనుగ్రహించి జీవాత్మ పరమాత్మ వైకుంఠనికి దారినిచ్చి తీసుకుపోయేటట్టు అనుగ్రహించాలని వారు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి ఏకాదశి సందర్భంగా స్వామివారి దర్శించుకున్న భక్తులందరికీ ఎల్లవేళల స్వామి వారి ఆశీస్సులు ఉండాలని అదేవిధంగా చేవెళ్ల నియోజకవర్గం ప్రజలందరూ సుఖశాంతులతో వెలగాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చేవెళ్ల నియోజకవర్గం ప్రజలకు ఏకాదశి శుభాకాంక్షలు ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు.

ఈ కార్యక్రమంలో చిలుకూరు బాలాజీ శివాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్, కన్నయ్య స్వామి, భక్తుడు పవన్ కుమార్, శివాలయ ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మహరామ్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షాబాద్ దర్శన్, చిలుకూరు ఉప సర్పంచ్ సుధాకర్ రెడ్డి, జొన్నాడ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.








## అర్చన ఆర్కేడ్ ఐటి కాంప్లెక్స్‌లో రక్తదాన శిబిరం

**సికింద్రాబాద్, జనవరి 10 (వార్త వేదిక సూర్య):** సామాజిక సేవా కార్యక్రమం లో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గం అర్చన ఆర్కేడ్ ఐటి కాంప్లెక్స్ లోని 3జి హెచ్.ఆర్ సర్వీసెస్, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్, ఐ.కె.యస్ హెల్త్ వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 35 మంది రక్తదాన దాతలు స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇలాంటి సేవ కార్యక్రమలు మరెన్నో చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా ప్రసాద్, అనిల్ కుమార్, శేఖర్, చెన్నారెడ్డి, సందీప్, ప్రేమ్ కుమార్, అరుల్ రాజ్, తదితరులున్నారు.



## బీజేపీ పార్టీ మోండా మార్కెట్ డివిజన్ అధ్యక్షుడుగా జితూ గుప్తా, ప్రశాంత్ జైన్ నియామకం

**సికింద్రాబాద్,జనవరి 10 (వార్త వేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీకి (బీజేపీ) మోండా మార్కెట్ డివిజన్ అధ్యక్షుడుగా జితూ గుప్తా, ప్రశాంత్ జైన్ నియమించిన సందర్భంగా వారిని శుక్రవారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ క్యాంప్ ఆఫీసు లో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మరి ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నరేందర్, సురేష్, వినయ్, హారీ, తరుణ్, రాంచందర్, రమేష్ యాదవ్, అనిల్, ప్రశాంత్, యకన్న, నర్సింగ్, హరి, చరణ్, శివయదవ్, సందీప్ ఉన్నారు.



## బీజేఎంసీలో ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు

### - అధికారులతో సమీక్షలో కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులను సమన్వయం చేసుకొని పని చేస్తున్నామని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర స్పష్టం చేశారు. శుక్రవారం కార్పోరేషన్ కార్యాలయంలో కార్పోరేషన్ కమిషనర్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

అందులో భాగంగా వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ, ట్రాడేలైసెన్స్ ల జారీ పై సమీక్షా, ఎల్ ఆర్ ఎస్ సర్వే, అడ్వర్ టైస్మెంట్ పన్నుల వసూలుపై సమీక్షా, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఆన్-అస్సెస్ట్, అండర్ అస్సెస్డ్ వసూలు పై సమీక్షా, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడటంపై, నూతన పనులపై, వన మహోత్సవంలో గల టార్గెట్ ప్రకారము నాటిన మొక్కల సంరక్షణ, నర్సరీ, రాబోవు సంవత్సంలో నర్సరీల పెంపుపై, వివిధ వార్డులలో నూతన వైర్లు ఏర్పాటు, రిపైర్స్‌పై సమీక్షా, భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు విడుదల, యూసీఎస్ వివరములపై సమీక్షా, అకౌంట్ విభాగంలో బ్యాలెన్స్, చెల్లింపులు, ఇతర అంశాలపై సమీక్ష, మెప్మా ఆడిట్, స్ట్రీట్ వెండర్, బ్యాంక్ లింకేజ్, ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్, వివిద టార్గెట్, నూతన సంఘాల ఏర్పాటుపై సమీక్ష చేపట్టినట్లు వివరించారు.

అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరించేలా చర్యలు చేపట్టామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలేశుడిని దర్శించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** ఆ తిరుమలేశుడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినంను పురస్కరించు



కొని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి వైకుంఠ ఏకాదశి పర్వదినాన వేకువ జామున తిరుమల శ్రీవారిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తన నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.





## మణికొండ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక చొరవ

### - మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్ అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండి పరిష్కరించడం జరుగుతుందన్నారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ చైర్మెన్ కస్తూరి నరేందర్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మణికొండ మున్సిపల్ పరిధిలో వివిధ వార్డులలో సిసి రోడ్ల కోసం రూ.578 లక్షలు, బీటీ రోడ్ల కోసం రూ.224 లక్షలు, పెండింగ్ లో ఉన్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.295 లక్షలు, ఎలక్ట్రికల్ వర్క్ ల కోసం రూ.55 లక్షలు, స్మశాన వాటికలో మిగిలిన పనుల కోసం రూ.36 లక్షలు, కాంపౌండ్ వాల్ నిర్మాణాలకు రూ.55 లక్షలు, స్టోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణాల కొరకు రూ.176 లక్షలు ఇతర మరమ్మత్తులు, పనుల నిర్వహణ కోసం రూ.673 లక్షలు, ఇతర అభివృద్ధి పనుల కోసం రూ.1952 లక్షలు మున్సిపల్ పరిధిలో మొత్తంగా అభివృద్ధి పనుల కోసం రూ.43.71 కోట్లుగా తీర్మానించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, మేనేజర్ శ్రీధర్, డిఈ శివ సాయి, ఏఈ సంజయ్ కుమార్, ఇతర శాఖల అధికారులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు

### - నార్సింగి మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. మంచిరేవుల వేణుగోపాల స్వామి దేవస్థానంలో వైకుంఠ




ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉత్తరద్వారం ద్వారా దర్శనం, భక్తులకు అన్నప్రసాదాల సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ..స్వామివారి కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారులు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ తరపున కృషి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** మణికొండ మున్సిపాలిటీలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పనకు చొరవ చూపుతామని మణికొండ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. మున్సిపాలిటీ పరిదిలోని మంచినీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని అధికారులను కోరారు. శుక్రవారం సీతారాం ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలసి కట్టుగా ఖైరతాబాద్ వద్ద గల జలమండలి కార్యాలయానికి వెళ్లి మంచినీటికి సంబంధించిన ప్రజా సమస్యలను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ప్రజల అవసరం మేరకు మంచినీటి సరఫరా లేదనీ వారు ఎదుర్కొంటున్న మంచి నీటి సమస్య పరిష్కారం, రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి తట్టుకొని, పరిస్థితికి తగ్గట్టు నీటి సరఫరా ట్యాంకర్ లను ఏర్పాటు చేసుకోవాలని, ఖిజ్రా కాలనీ, గోల్కొండ హిల్స్, నెక్నంపూర్, నెమలి నగర్ తది తర ప్రాంతాలలో నీటి సరఫరా పైప్ లైన్లు పూర్తిగా ఏర్పాటు చేయాలని, అల్కాపుర్ స్పోర్ట్స్ పార్క్ లో గల 2.5 ఎంఎల్.డి, కృష్ణా రెడ్డి నగర్ 0.5 ఎంఎల్.డి సామర్థ్యం గల రిజర్వాయర్ లు నిరూపయోగంగా ఉన్నాయని, సామర్థ్యం మేర నీటి సరఫరా జరుగడం లేదనీ అన్నారు. నెమలి నగర్ లో



రిజర్వాయర్ కట్టడానికి స్థలం ఉన్నను కట్టలేదని తెలిపారు. ప్రజల వద్ద నుండి డ్రైనేజీ సిస్తు వసులు చేయడం మాత్రమే జలమండలికి తెలుసని అందుకు తగ్గట్టు ప్రజా సౌకర్యార్థం పనులు జరపకుండా మున్సిపాలిటీ వారిపై నెట్టడం, పై విషయాలన్నీ జలమండలి అధికారి మయాంక్ మిత్తల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈ.డి) దృష్టికి తీసుకెళ్ళడం, ప్రజా సౌకర్యార్థం పనులు మెరుగు పరచాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు అధికారులు సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ల ధనరాజ్, గుట్టమీధి నరేందర్, అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, ఏర్పుల శ్రీకాంత్, ఆరీఫ్ మొహమ్మద్, అష్ఫాక్ అలి, సుమనళిని తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి పర్వదినం స్వామివారికి ప్రత్యేకం

### రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి

**ఎల్బీనగర్ వార్తావేదిక సూర్య జనవరి 10:** నియోజకవర్గం పరిధిలోని లింగోజిగూడ డివిజన్ గ్రీన్ పార్క్ కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయం మరియు తుర్కయాంజాల్ మున్సిపాలిటీ తొర్రూర్ గ్రామంలోని శ్రీ రంగనాయకి శ్రీ రంగనాథ స్వామి ఆలయాలను తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి శుక్రవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు వేద పండితులచే మంత్రోత్సవాలతో ఘనంగా నిర్వహించారు ఈ



కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, నక్క శివలింగం గౌడ్, దాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి, పన్యాల జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, గోపాల్ రెడ్డి, అనిల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తోకటి కిరణ్, సుధీర్ రెడ్డి, కారుకొండ శివ నాయకులు కార్యకర్తలు సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర హై స్కూల్‌లో ఘనంగా భోగిమంటలతో సంక్రాంతి పండుగ

**దంతాలపల్లి, వార్తా వేదిక సూర్య, జనవరి:10**
దంతాలపల్లి మండలంలోని స్థానిక అక్షర హైస్కూల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాఠశాలలో ఈ రోజు సంక్రాంతి పండుగ విధివిధానమును పిల్లలకు తెలియజేస్తూ బాలికలకు ముగ్గుల పోటీలు మరియు బాలురకు పతంగులు ఎగురవేసే పోటీలను ఏర్పాటు చేసి ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులు ప్రకటించడమైనది. కార్యక్రమానంతరముభోగి మంటలను వేయడం జరిగింది. ఈ భోగి మంటల చుట్టూ విద్యార్థులు కోలాటం ఆడి పండుగ సంతోషంగా గడపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ సింగారపు యాకయ్య, వైస్




ప్రిన్సిపాల్ తిరునగరి శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**సికింద్రాబాద్, జనవరి 10 (వార్త వేదిక సూర్య):** వైకుంఠ ఏకాదశి వేడుకలు పురస్కరించుకొని బౌద్ధనగర్ రామాలయం ఆలయం మరియు సీతాఫాల్మండి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్లు డాక్టర్ హేమ సామల, కంది శైలజ శ్రీకాంత్



పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు.

## ఆర్.కె.పురం ఎంపిపిఎస్ స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాల వేడుకలు

**సికింద్రాబాద్, జనవరి 10 (వార్త వేదిక సూర్య):** సంక్రాంతి ఉత్సవాలు పురస్కరించుకొని ఆర్ కె పురం ఎంపిపిఎస్ స్కూల్ లోని ఘనంగా సంక్రాంతి సంబరాల వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఉపాధ్యాయురాలు సయ్యద్



రూహీ, టి.వర్షా అక్కడ ఉన్న స్కూల్ పిల్లలతో కలసి ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాలు ఉన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో ఇరుముడి సమర్పించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**సికింద్రాబాద్, జనవరి 10 (వార్త వేదిక సూర్య):** గత 41 రోజుల నుంచి అయ్యప్ప స్వామి దీక్షలో భాగంగా శుక్రవారం శబరిమలలోని అయ్యప్ప దేవాలయంలోని కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ ఇరుముడి సమర్పించి అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూసుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.



అలాగే సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సికింద్రాబాద్, జనవరి10 (వార్త వేదిక సూర్య):** సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని గోల్కొండ జోన్ పరిధిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ముస్తైదాపుర (గెజిటెడ్) లో పిల్లలకు ముగ్గుల పోటీలు,మెహందీ పోటీలు ఘనంగా నిర్వహించి సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. అదే విధంగా ఈ పాఠశాలకు డీఎస్సీ 2024 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు సి.హెచ్.వెంకటేశ్వర రావు,




జి. నగేష్, మాధవీలత లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్. రామనందయ్య, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు సునీత యాదవ్, ఇతర ఉపాధ్యాయ మిత్ర బృందంతో కలిసి ఘనంగా సన్మానించారు.

# ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ప్రారంభం







**భూదాన్‌పోచంపల్లి,జనవరి 10 (వార్త వేదిక సూర్య):** మండలంలోని ముక్తాపూర్ చింత బావి గ్రామాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, యూనిట్ 2 వాలంటీర్ల ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం కార్యక్రమాన్ని మహాత్మా గాంధీ యూనివర్సిటీ నల్లగొండ ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మద్దిలేటి పసుపుల శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతూపాటు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని కోరారు. ఎన్ఎస్ఎస్ ఉద్దేశం ఉపయోగాలు, వాలంటరీ శిక్షణ శిబిరంలో చేయాల్సిన పనుల గురించి ఆయన వివరించారు. శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసి కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ స్టేట్ ఆఫీసర్ నరసింహ గౌడ్ , కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ చైర్మన్ హరిప్రసాద్ , కౌన్సిలర్లు దా రెడ్డి మంజుల, కొంగరి కృష్ణ, మాజీ సర్పంచులు దారెడ్డి మల్లారెడ్డి, మునుకుంట్ల బాలచందర్ గౌడ్, నాయకులు ఇట్ట మో ని నరేందర్, కొండమడుగు రాజు, ఇ డమొని అంజయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు దుర్గం సాయి వర్ధన్, వి. జ్యోతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వేణుగోపాలస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు




**గుండాల, జనవరి 10 (వార్త వేదిక సూర్య):** సుద్దాల శ్రీ వేణుగోపాల స్వామి వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్యభామ దర్శనానికి భక్తులు పోటెత్తారు. అభిషేక సేవ అనంతరం ఉదయం 6.45 గంటల నుంచే ఆలయ అధికారులు దర్శనాలకు అనుమతించారు. ప్రొటోకాల్ ప్రముఖులకు అనుకున్న సమయం కంటే ముందే దర్శనం కల్పించారు. శుక్రవారం తెల్లవారుజామునే పలువురు ప్రముఖులు శ్రీ వేణుగోపాల స్వామిని ముక్కోటి ఏకాదశి అత్యంత వైభవంగా నిర్వహించిన వేద పండితులు శ్రీ వేప నరసింహమూర్తి సరబోజు వెంకటేశ్వర చార్యులు ఈ ఆధ్వర్యంలో సుద్దాల గ్రామ పుర ప్రముఖులు దేవాదాయ కమిటీ సభ్యులు అశేష జనానికి అత్యంత వైభవంగా నిర్వహించుకున్న కార్యక్రమాన్ని భక్తులు ఈ సందర్భంగా సంతోషాన్ని వ్యక్తంచేశారు.

ఈ పుణ్య కార్యక్రమాన్ని ప్రత్యక్షం గానూ పరోక్షంగానూ మీడియా, సోషల్ మీడియా వాట్సాప్ ఫేస్బుక్ ట్విట్టర్ టెలిగ్రామ్ యూట్యూబ్ ఛానల్స్ ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా భక్తులు సుదీర్ఘ ప్రాంతాల నుండి వీక్షించి తరించిపోయారు.

ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా పలువురు భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ స్వామి వారి పుణ్య కార్యక్రమాలను వీడియోల ద్వారా ఫోటోల ద్వారా వీక్షించి పుణ్యఫలాలు పొందామని సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు ఇటువంటి పుణ్య కార్యక్రమాలు రానున్న కాలంలో అత్యంత వైభవంగా నిర్వహించడానికి తాము కూడా ముందుకు వస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుద్దాల ప్రభాకర్ తేజ తన కుటుంబంతో కలిసి దర్శనం చేసుకున్నారు. మరియు కొత్తపల్లి కృష్ణమూర్తి,కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు నెంబర్ సీనియర్ నాయకులు గూడ ఉపేందర్ గౌడ్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 236 పరుగులతో విజయం సాధించిన బీజేఆర్ యూత్




**సంస్థాన్ నారాయణపురం, (వార్త వేదిక సూర్య):** ప్రీమియర్ లీగ్ గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రావ్ యూత్ అండ్ 1995 96 బ్యాచ్ స్నేహ యూత్ ఇరుజట్ల మధ్య బాబు జగ్జీవన్ రావ్ యూత్ సభ్యులు తన క్రికెట్ ప్రాంగణంలో ఆడియన్స్ సంతోషాలకు ఉత్సాహంతో బి జె ఆర్ యూత్ సభ్యులు. 8 ఓవర్లకు. 236 పరుగులు విజయం సాధించిన ఘనత బిజేఆర్ యూత్ సభ్యులది ఉత్సాహభరితంగా కొనసాగుతున్న టోర్నమెంట్స్ లో కేరింతలతో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రాంగణంలో ప్రతి ఒక్కరికి ఆనంద ఉత్సవాన్ని నింపింది మానసిక ఉల్లాసానికి ఆరోగ్యవంతనికి ద్రోహత పడుతుంది తనలో ఉన్నటువంటి కృషి పట్టుదలతోటే విజయాన్ని సాధించే దిశలో బాబు జగ్జీవన్ రావ్ యూత్ దాదాపు నాలుగు సంవత్సరాలుగా అనేక విజయకేతనాలు ఎగిరేస్తూ 38 షీల్డ్ తో పాటు ప్రత్యేక షీల్డ్ ప్రైజ్ మనీ తీసుకొని మండల కేంద్రంలోని మొట్టమొదటి స్థాయిలో నిలిచిన ఘనత దక్కింది ఈ క్రీడాలలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఎండి ఆరిఫ్ 184 పరుగులతో నాట్ అవుట్ గా నిలిచారు ఘనవిజయం సాధించిన బి జె ఆర్ యూత్ కాంగ్రెస్ పార్టీ ఎస్సిసిఎల్ మండల నాయకులు రేవనపల్లి గోపాల్ సహకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజేఆర్ యూత్ సభ్యులు చెరుకుపల్లి భాస్కర్ సుక్కగిరి సుక్క భాస్కర్ చెరుకుపల్లి కృష్ణ చెరుకుపల్లి శ్రీకాంత్ చెరుకుపల్లి హరికాంత్. పొట్ట గణేష్ వడ్డేపల్లి విష్ణువర్ధన్ సుక్క చందు రేవనపల్లి కిషోర్ జనగాం కిరణ్ జనగాం రాజు పొట్ట లింగస్వామి నక్క పవన్ రేవనపల్లి యాదగిరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# 25 సం. తర్వాత క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న 1995-96 స్నేహ యూత్

**సంస్థాన్ నారాయణపురం, (వార్త వేదిక సూర్య):** మానసిక ఉల్లాసానికి ఆరోగ్యవంతంగా ఉండేందుకు క్రీడల విశిష్టతను నేటి యువతరానికి సహకారం ఇస్తూ మట్టిలో మాణిక్యాన్ని వెలికి తీసే ప్రయత్నం చేస్తున్న అన్ని రంగాలలో కంటే అతి ముఖ్యమైన రంగం క్రీడారంగం మనీ గుర్తించి 1995-96 గుర్తించి క్రీడారంగంలో పాల్గొన్నారు. క్రీడలు మనిషికి పేరు ప్రఖ్యాతలు తెచ్చి సమాజంలో మంచి పౌరునిగా గుర్తిస్తాయి యువకులు మత్తు గుట్కా వంటి వ్యసనాలకు అలవాటు పడకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని వారి యొక్క భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతరానిది విద్యార్థి విద్యార్థిని ప్రపంచాన్ని చాటించే విధంగా తనకున్నటువంటి సంకల్పంతో ముందుకు సాగాలి అప్పుడే మనిషి ఒక గుర్తింపు తో పాటు విలువను నిస్తుంది శ్రమించనిదే ఫలితం రాదు.

ఎంతటి త్యాగానికైనా సిద్ధమై విజయ సంకేతాన్ని ఎగరవేయాలి ఈ కార్యక్ర మంలో స్నేహ యూత్ అధ్యక్షులు ఎండి అజహార్ రాపర్తి కరుణాకర్ ఉప్పల లింగస్వామి రాసాల యాదయ్య. భాస్కర్ జక్కిడి సుదర్శన్ రెడ్డి. పెదగొని వెంకటేష్ పేరా రమేష్ లచ్చమ్మ గూడెం మల్లేష్ వార్త మిర్రర్ విలేకర్ చిలువేరు జంగయ్య. రేవనపల్లి యాదగిరి. వార్తా వేదిక సూర్య విలేకర్ ఆర్ బి రాములు ఉప్పల కృష్ణ



గోశిక సామి తదితరులు క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనడం జరిగింది

## మతిభ్రమించి మాట్లాడుతున్న
# మాజీ ఎమ్మెల్యే గొంగిడి

**ఆత్మకూరు (ఎం), (వార్త వేదిక సూర్య):** గత 10 సంవత్సరాల మీ పాలనలో అభివృద్ధికి దూరమైన ఆలేరు నియోజకవర్గం ని ఒక ఏడాది కాలంలోనే అభివృద్ధి అభివృద్ధి వైపు నడిపిస్తున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీర్ల ఐలయ్య మీద అధికారం కోల్పోవడంతో మతిభ్రమించి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేయడం మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి కి తగదు . మీరు 10 సంవత్సరాల క్రితం మీ వ్యక్తిగత జీవితాలు ఎట్లా ఉండెనో పది సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఎలా ఉన్నాయి అని గుర్తుంచుకోవాలి. బీర్ల ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఆలేరు నియోజకవర్గం అన్ని విధాలుగా ఆదుకున్న వ్యక్తి బీర్ల ఐలయ్య అటువంటి వ్యక్తి మీద మీరు చేసిన ఆరోపణలు పది రోజుల్లో నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకోవాలి .ఇలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడితే ఆలేరులో తిరగకుండా ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో



మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, ఓబీసీ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, మాజీ సర్పంచ్ నగేష్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, కాంగ్రెస్ నాయకులు తండ శ్రీశైలం ,ఏర్పు వెంకన్న,ఎలగందుల మహేష్, సత్తిరెడ్డి ,బోడ శ్రీనివాస్, జెట్ట సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన

## సమాచార పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ బొమ్మర బోయిన కేశవులు







**యాదాద్రిభువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీ తనం కోసం తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టం పై 2025 నూతన సంవత్సరంలో విస్తృతంగా అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. యాదాద్రి భోవనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో శుక్రవారం సమాచార హక్కు చట్టంపై నిర్వహించిన సదస్సులో, అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యుపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టం ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనది చెప్పారు. దానిని పౌరులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన పేదప్రజలకు అందేలా కృషిచేస్తుందని తెలిపారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి కార్యకర్తలు, సభ్యులు కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో పనిచేయాలని సూచించారు. ఈ యేడాది సమాచార హక్కు చట్టం పై గ్రామ, మండల, జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో విరివిగా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సమితి కో ఆర్డినేటర్ గా మెట్టు మధు ను నియమిస్తూ నియామక ఉత్తర్వులు అందచేశారు. అంతకు ముందు 2025 సంవత్సరం సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ 2025 క్యాలెండరు ఆవిష్కరించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.






# కృష్ణవేణి పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 10 (వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్‌స్కూల్‌లో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ముందస్తుగా భోగి సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గాలి పటాలు, విద్యార్థినిలు గొబ్బెమ్మలు ఏర్పాటు చేసి రంగవ ల్లులను అందంగా తీర్చిదిద్దారు. భోగి మంటలు,హరిదాసు వేషధారణలతో సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. తరగతుల వారిగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వంగూరి పాండు , ప్రిన్సిపాల్ విశ్వనాథం , అకౌంట్స్ మేనేజర్ వంగూరి స్వాతి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, జనవరి 10 (వార్త వేదిక సూర్య):** మండలంలోని ఇంద్రియాల గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు బండి దయాకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్ శుక్రవారం




స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గురునాథం , నాయకులు బండి శేఖర్, రేవల్లి అశోక్, తోట మహేష్, కందాల శ్రీకాంత్, గడ్డం పవన్, మాకోలు ప్రవీణ్, ఉపాధ్యాయులు వందన, హనుమంత రెడ్డి, ఎండి యూసఫ్, శ్రీహరి, అఫ్జల్, హుస్సేనా బేగం, అనురాద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 10 (వార్త వేదిక సూర్య):** మండలంలోని పలు దేవాలయాల్లో వైకుంఠ ( ముక్కోటి) ఏకాదశి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని మార్కండేశ్వర స్వామి, లక్ష్మీనారాయణ స్వామి, కనుముకులలో పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి





దేవాలయం , దేశ్ ముకి సాయి బృందావనంలో వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు వైకుంఠనాధుడిగా దర్శనం ఇచ్చారు. పలు దేవాలయాల్లో మామిడి తోరణాలు పూలతో అందంగా అలంకరించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు . ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లు కోట పుష్పలత మల్లారెడ్డి , సీత సత్యనారాయణ, అంకం వినోద్, మాజీ ఎంపీపీ సార సరస్వతి బాలయ్య గౌడ్, నాయకులు అంకం మురళి, కోట అభిలాష్ రెడ్డి, అంకం యాదగిరి, భారత ఆంజనేయులు, ఇంజమూరి యాదగిరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకాదశి సందర్భంగా భక్తుల ప్రత్యేక పూజలు

**సంస్థాన్ నారాయణపురం,జనవరి 10 (వార్త వేదిక సూర్య):** మండలంలోని రాచకొండ పరిధిలో గల ప్రత్యేక గాంచిన పురాతనపు శివాలయంలో భక్తులు ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నియమ నిష్ఠతో ఆలయ ప్రాంగణంలో భక్తులు పూజలు నిర్వహించి గ్రామీణ ప్రాంత ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవుని కోరుకుంటూ



ఆలయ పూజారి తో పాటు అనేకమంది భక్తులు దేవివుని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజించారు ఈ కార్యక్రమంలో రాచప్ప కమిటీ అధ్యక్షులు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్ కార్యదర్శి సూరపల్లి వెంకటేశం కొండ శ్రీను పేరు రమేష్ దేవాలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చిన నగేష్

**ఆత్మకూరు ఎం,జనవరి 10 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రానికి చెందిన రాగీరు అంజయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది... వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి వారి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్ఫూర్తితో వారి



కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహచారి,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్యగౌడ్ ,%రాజు% డైరక్టర్ నోముల వెంకట్ రెడ్డి, నాయకులు మురారిశెట్టి మల్లేశం,జన్నాయికోడె యుగంధర్,ఎద్దు వెంకన్న,బొబ్బలి అంజిరెడ్డి,రంగ శేఖర్,రంగ స్వామి,రంగ శ్రీను,కట్టేకోల అబ్బసాయులు,రాగిరు నర్సింహా,లోడి శ్రీశైలం, రాగటి స్వామి,పాశం మల్లారెడ్డి,కోరే యాదయ్య,పైళ్ల బుచ్చి రెడ్డి,ఎలగందుల శ్రీను,ఎలాగందుల మహేష్,కోరే మల్లేష్,రాగటీ సత్యనారాయణ,,కోరే అశోక్,బండ సురేష్ తదితరులు పాల్గొన్నారు...

## మార్కండేశ్వర బ్రహ్మోత్సవాలకు
# పట్టు వస్త్రాల తయారీ

**భూదాన్ పోచంపల్లి, జనవరి 10 (వార్త వేదిక సూర్య):**
జనవరి 31న స్థానిక మార్కండేయ స్వామి దేవాలయం 48వ బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో స్వామివారికి కళ్యాణం లో ధరింపజేసే పట్టు వస్త్రాలను పద్మశాలి మహాజన సంఘం భవనంలో భోగ వంశస్తుల వారి ఆధ్వర్యంలో రూపకల్పన కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు



పట్టు వస్త్రాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘ ఉపాధ్యక్షులు భోగ నరసింహ అంకం మురళి జిల్లా ఫోటో అండ్ వీడియో, దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ , ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ భోగ విజయ్, ప్రతినిధులు భోగ రమేష్ భోగరాజు,చేనేత కార్మికుడు మేకల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## బీర్ల ఐలయ్య కురుమకు శుభాకాంక్షలు

**బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గణం నర్సింహ్మా కురుమ కుటుంబ సభ్యులు**

**సంస్థాన్ నారాయణపురం,జనవరి 10 (వార్త వేదిక సూర్య):**
ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమని గణం నర్సింహ్మా కురుమ. లక్ష్మి దంపతులు వారి కుమారులు గిరిప్రసాద్ కురుమ. హరిప్రసాద్ కురుమ కుటుంబ సమేతంగా ఈ రోజు యాదగిరిగుట్ట వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరము మరియు ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు అదేవిధంగా అడ్వాన్స్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా గణం నర్సింహ్మా



కురుమ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్న కురుమ కులంలో ఆలేరు ఎమ్మెల్యేగా గెలిచిన ఏకైక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కురుమకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పదవి కేటాయించి క్యాబినెట్ లోకి తీసుకోవాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జరిగినటువంటి గత అసెంబ్లీ ఎన్నికల్లో కురుమలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని బీర్ల ఐలయ్య గారికి మంత్రి పదవి ఇచ్చినట్లైతే జరగబోయే అటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమలు కాంగ్రెస్ కు అత్యధిక సీట్లు గెలిపించడానికి ముందు ఉంటారని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## ఎల్లంకి గ్రామ వీఆర్ఏ కర్రీ యాదగిరి మృతి

**రామన్నపేట, జనవరి 10(వార్తా వేదిక సూర్య):**
రామన్నపేట మండలంలోని ఎల్లంకి గ్రామ వీఆర్ఏ కర్రీ యాదగిరి (70) గురువారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న రామన్నపేట మండల తహసీల్దార్ లాల్ బహుదూర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సిబ్బంది, వివిధ గ్రామాల వీఆర్ఏలు కలిసి యాదగిరి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, ప్రభుత్వం తరుపున రూ. 20,000/- రూపాయలు దహన సంస్కారాల నిమిత్తం వారి కుటుంబ



సభ్యులకు అందజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి ప్రభుత్వం నుండి వచ్చే సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసిన మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి షరీఫ్

**సంస్థాన్ నారాయణపురం,జనవరి 10 (వార్త వేదిక సూర్య):** ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల సమస్యలు పరిష్కరించాలని మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసిన సందర్భంగా ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలోనే చరిత్ర కలిగినటువంటి ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేయగలరని కోరారు గతంలో రాచకొండ ప్రాంతంలో సినిమా ఇండస్ట్రీని ఏర్పాటు చేసి జిల్లాలోని నిరుద్యోగంతో యువత అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది పేద యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి జీవితాలలో వెలుగునిచ్చిన వారైతారని తెలిపారు రాచకొండలో సాగు చేస్తున్నటువంటి రైతులందరికీ పోడు భూముల పట్టాలు ఇచ్చే విధంగా ప్రయత్నించి హరిజన గిరిజన పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు చేసిన వారు అవుతారని కోరారు అన్యాయక్రాంతమైతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబంధ హస్తాలు కింద నలిగిపోతున్న రాచకొండ వ్యవసాయ సాగుభూములను పరిరక్షించి ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లను నిర్మించాలని కోరారు వ్యవసాయంపైనే ఆధారపడిన వీరికి



ఎలాంటి జీవనోపాధి లేక అనేకమంది పెట్టిన పెట్టుబడి వెళ్లకుండా హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. కోటి ఆశలతో ఎదురుచూసే రైతుల కళ్ళల్లో ఆనంద భాష్పాలను చూపుతారని కోరుతున్నాను.

## విజ్ఞాన్స్‌లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**సంప్రదాయ వస్త్రాల్లో మెరిసిన విద్యార్థులు**

**విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు**

**భూదాన్ పోచంపల్లి జనవరి 10 ( వార్త వేదిక సూర్య):**
సంక్రాంతి విశిష్టతను తెలిపే రంగురంగుల రంగవల్లులు, కీర్తనలు, సాంప్రదాయ వంటకాలు, పతంగి పోటీలతో తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా పోచంపల్లి మండలం దేశ్‌ముఖ్ విజ్ఞాన్ హిల్స్‌లోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ(హైదరాబాద్)లో స్టూడెంట్ అఫైర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంతో పోటీ పడుతూనే మనదేశ సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించడానికి వారధిగా నిలవాలని పిలుపునిచ్చారు. మన పండుగల్లోని విశిష్టతను, శాస్త్రీయతను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలపై గౌరవం పెంచాలనే ఉద్దేశంతో వర్సిటీలో అన్ని పండుగలు, ఇతర ప్రాముఖ్య కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సంక్రాంతి అంటేనే రైతుల పండుగని వివరించారు. సంక్రాంతి పర్వదినాల్లో పల్లెటూళ్లు ఎంతో అందంగా, ఆహ్లాదంగా ఉంటాయన్నారు. రకరకాల జానపద వినోద కళాకారులు, పగటివేషధారులు ఈ పండుగ సమయంలో పల్లెల్లో వినోదాన్ని పంచుతారని పేర్కొన్నారు. ఎడ్ల పందేలు, కోడి పందేలు, రంగవల్లులు, గొబ్బెమ్మలు.. ఇలా సంక్రాంతి అంటేనే సరదాల పండుగ అని చెప్పారు.

**కళకళలాడిన యూనివర్సిటీ ప్రాంగణం**

సంక్రాంతి సంబరాలతో విశ్వవిద్యాలయ ప్రాంగణం కొత్త కళను సంతరించుకుంది. విద్యార్థులు పూజలు నిర్వహించి, పొంగళ్లు పొంగించారు. చెరుకుగడలతో తోరణాలు అల్లారు. రంగు రంగుల ముగ్గులు వేశారు. భోగి మంటలు వేశారు. సంక్రాంతి విశిష్టతను తెలిపేలా కార్యక్రమాలు నిర్వహించారు. పిండి వంటలు, సాంప్రదాయ వంటలు వండారు. రంగవల్లులు ఆకర్షించాయి. గాలిపటాలు, బెలూన్లు ఎగురవేశారు. ప్రత్యేక పూజలు జరిపారు.

అనంతరం పతంగి పోటీలు నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు సాంప్రదాయ దుస్తుల్లో మెరిశారు. ఆహ్లాద వాతవరణంలో వేడుకలు జరుపుకున్నారు. సంబరాల్లో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ కార్మికుల నిరసన

**రామన్నపేట :జనవరి 10(వార్తా వేదిక సూర్య):**
గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికులునడిరోడ్డు మీద నిరసన వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు మండల కన్వీనర్ గొరెగే సోములు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం హాజరై మాట్లాడుతూ గతంలో పెండింగ్ వేతన నివ్వాలని ఎంపీడీవో ఆఫీస్ ముందు టోకెన్ సమ్మె చేసి వినతి పత్రం ఇచ్చి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేసిన కూడా ఈ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నది కారోబార్లను ప్రత్యేక స్టేటస్ కల్పించాలని, గ్రామపంచాయతీలో ఐదు నెలలు నుండి వేతనాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరం.

ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి51 జీవో రద్దు చేయాలని 60వ జీవ ప్రకారంగా వేతనాలు ఇవ్వాలని మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల అందరి పేర్లు ఆన్లైన్లో చేయగలరని PF, ESI సౌకర్యం కల్పించాలని గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను ఇవ్వాలని



డిమాండ్ చేశారు.

కార్యక్రమానికి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గాదె ఎల్లయ్య , నకరికంటి రాము మరియు సిబ్బంది సిహెచ్ స్వామి, మంటి అంజయ్య, నాగరాజు, రేవనపల్లి సాలమ్మ, ఉక్కుర్తి లక్ష్మమ్మ, సుగుణమ్మ, జయమ్మ ,నవనీత తదితరులు పాల్గొన్నారు.

## సుద్దాల అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు

**ఇప్పటికే కబడ్డీ ప్లే గ్రౌండ్ మరియు వాలిబాల్ ద్రోజెర్స్‌తో ఏర్పాట్లు చేసిన అబ్బాస్ పౌండేషన్ టీం సభ్యులు.**

**గుండాల, జనవరి 10 ( వార్త వేదిక సూర్య):**
సుద్దాల గ్రామంలో మీ మీ టీమ్ లను ఎంట్రీల కోరకు సంప్రదించవల్సిన నెంబర్లు కబడ్డీ వాలిబాల్, యమగాని బాలు 9505263700 తుంగ నరేష్ 9848030610 ముగ్గుల పొటిలకు సంప్రదించవల్సిన పేర్లు కాసం శోభ,సరబోజు రమ,మెంబర్స్ ని సంప్రదించవలెను. సంక్రాంతికి జరగబోయే అబ్బాస్ పౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా క్రీడలలో పాల్గొని విజయం సాధించిన క్రీడాకారులకు.ముఖ్య అతిథి ప్రభుత్వ విప్పు ఆలేరు శాసనసభ్యులు బీర్లా ఐలన్న గారి చేతుల మీదుగా ట్రోఫీ అందించడం జరుగుతుంది కావున క్రీడాకారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం




చేయగలరని మనవి చేస్తున్నాము. నూతన సంవత్సర,సంక్రాంతి పండుగ సందర్భంగా భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిది అబ్బాస్ పౌండేషన్ స్కూల్ ఆధ్వర్యంలో క్రీడల టోర్నమెంట్లు క్రీడాకారులు ఆసక్తికరంగా క్రీడలను ప్రోత్సహించాలని ఆబ్బాస్ పౌండేషన్ క్రీడాకారులను పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరూతున్నారు.

## ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలు

**వలిగొండ: జనవరి 10( వార్త వేదిక సూర్య):**
వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్‌పురంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆడపడుచులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి తెలిపారు. ఎజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ ఆడపడుచులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తారు. ఈ ముగ్గుల పోటీలు ఆదివారం ఉదయం నుండి ప్రారంభించడం జరుగుతుందని



ముగ్గులను పరిశీలించి అక్కడే విజేతలకు బహుమతి ఇవ్వడం జరుగుతుందని ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. మొదటి బహుమతిగా 2016/- రూపాయలు రెండో బహుమతిగా 1016/- మూడో బహుమతి నుండి ఆరవ బహుమతివరకు చీరలు బహుమతులుగా ఇవ్వబడును. అదేవిధంగా ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ఉంటుందని ఎజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ ముగ్గుల పోటీలు గ్రామ ఆడపడుచులు అందరూ పాల్గొని ఈ ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు కోరారు.



## క్రీడలతో మానసికోల్లాసం : ఎమ్మెల్యే మందుల సామేలు

**అడ్డగూడూరు జనవరి10(వార్త వేదిక సూర్య):** అడ్డగూడూర్ మండల కేంద్రంలో ఎస్వీఆర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంటును తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.క్రీడలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, కోపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇటికాల చిరంజీవి, పూలపల్లి సోమిరెడ్డి, పాశం సత్యనారాయణ, గూడెపు పాండు ,బొమ్మగాని లక్ష్మయ్య, నిమ్మనగోటి జోజి, మార్కెట్ డైరెక్టర్ బాలెంల సాగర్, బాలెంల సైదులు, మహిళా నాయకురాలు దాసరి వీరలక్ష్మి, ఎస్వీఆర్ యూత్ అధ్యక్షులు పూలపల్లి రాజశేఖర్ రెడ్డి, యూత్ సభ్యులు సుతారపు నరేష్, పయ్యావుల సాయికుమార్, జోగు మధు, నరేష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




## లారీ కిందపడి మహిళ మృతి

**రామన్నపేట, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన జిల్లాల వెంకటేశం శుక్రవారం రామన్నపేటకు పని మీద భార్య సుభద్ర తో కలిసి బైక్‌పై వెళ్తుండగా రామన్నపేటలోని చేపల మార్కెట్ దగ్గరకు రాగానే వారి వెనకాలే వస్తున్న లారీ అతివేగంగా వచ్చి బైక్ ని ఢీకొట్టడంతో బైక్ వెనకాల కూర్చున్న సుభద్ర కింద పడిపోగా ఆమె తలపై నుంచి లారీ టైర్లు వెళ్ళగా అక్కడికక్కడే మృతి చెందింది. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని రామన్నపేట ఎస్సై మల్లయ్య తెలిపారు.

## తిరుపతి తొక్కిసలాటకు చంద్రబాబే బాధ్యత వహించాలి

**- సుద్దాల వేద పండితులు సరబోజు వెంకటేశ్వర చారి**

**గుండాల, జనవరి 10 (వార్త వేదిక సూర్య):**
సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తానన్న దీనికి ఏం సమాధానం చెబుతారు.సుద్దాల వేద పండితులు సరబోజు వెంక టేశ్వర చారి ఆరుగురు భక్తులు చనిపోతే హైందవ శంఖారావం నిర్వాహకులు ఏం చేస్తున్నారని వేద పండితులు సరబోజు వెంకటేశ్వర చారి మండిపడ్డారు



తిరుపతి జిల్లా - తిరుపతి నగరంలో తొక్కిసలాట ఘటనపై మండిపడ్డారు తొక్కిసలాటకు చంద్రబాబే బాధ్యత వహించాలని అన్నారు. పశువుల మంద మాదిరిగా భక్తులను తోసేశారని వాటికి సంబంధించిన వీడియో ఆధార సాక్షాలు ఉన్నాయని ప్రజల ప్రయోజనాలను చంద్రబాబు పట్టించుకోరని టీటీడీ వ్యవస్థ పూర్తిగా వైఫల్యం చెందడంతోనే తొక్కిసలాట జరిగిందన్నారు. భక్తులకు నీళ్లు, ఆహారం అందివ్వలేని పరిస్థితి లో టీటీడీ యంత్రాంగం పనిచేస్తావుందని ఇంతమంది భక్తులు ఒక్క సారిగా చొచ్చుకు రావడంతోనే తొక్కిసలాట జరిగిందని కనీస భద్రత కల్పించాల్సిన అధికారులు, సిబ్బంది వ్యవహారాల శైలిని పట్టించుకునే నాథుడే లేడన్నారు. ఇవాళ చంద్రబాబు పర్యటన కోసం వందలాది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. కానీ తొక్కిసలాట జరిగిన సమయంలో ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తానన్న దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. దేవుడిని రాజకీయాల కోసం పావులా వాడుకుంటున్నారని తెలిపారు.

## పల్లివాడ పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**రామన్నపేట బీజనవరి 10 (వార్త వేదిక సూర్య):** పల్లివాడ ప్రాథమికోన్నత పాఠశాలలో RBSK రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం టీం-A వారిచే విద్యార్థులకు శుక్రవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షల అనంతరం అవసరమైన విద్యార్థులకు మందులు అందజేశారు. విద్యార్థులందరికీ సీజనల్ జబ్బులు రాకుండా, ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. శ్రీకాంత్, డా. సవోబర్ సైదా, హెల్త్ టీం సభ్యులు కళ్యాణి, స్వేత పాఠశాల ప్రదానోపాధ్యాయులు శ్రీమతి సుధారాణి, ఉపాధ్యాయులు ఘూసీరాం, పాల్వంచ హరికిషన్ క్రిష్ణయ్య, నిర్మల.జయశ్రీ, భూపాల్, లలిత, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.






# శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ, జనవరి 10 (వార్త వేదిక సూర్య):** వైకుంఠ ఏకాదశి పండుగను పురస్కరించుకొని శుక్రవారం నాడు దేవరకొండ పట్టణ పరిధిలోని గరుడాద్రి నగర్ సంతోషి మాత రోడ్డు ప్రక్కన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సందర్శించి, స్వామి వారిని దర్శించుకొని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి, అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం తాను ప్రత్యేక శ్రద్ధ చూపుతానని హామీ ఇచ్చారు, దేవాలయ ప్రాంగణం పునరుద్ధరణకు ప్రభుత్వ సహాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటానన్నారు, ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసం, ఆలయంతోపాటు ప్రాంతీయ అభివృద్ధి కార్యకలాపాలను



ముందుకు తీసుకువెళ్లాలని తన సంకల్పాన్ని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ ఛైర్మన్ & దేవాలయ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి దొడ్డి అశోక్, కోశాధికారి శిరంధాస్





కృష్ణయ్య,ఉపాధ్యక్షులు దొడ్డి వేంకటేశ్వర్లు,మాజి ఎంపీపీ గోవింద్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,పానగంటి మల్లయ్య,ఇమ్మడి భద్రయ్య, కర్నాటి పురుషోత్తం, దొడ్డి సుధాకర్,నక్క వెంకటేష్,శ్రవణ్ కుమార్,యువ నాయకులు సుభాష్ నాయక్,పట్టణ వైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల లిస్టు విడుదల చేయాలి

### 5వ రోజు పలు ప్రజాసంఘాలు మద్దతు

**నల్లగొండ టౌన్, జనవరి 10 (వార్త వేదిక సూర్య):** డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పేర్లతో కూడుకున్న లిస్టు విడుదల చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధనా కమిటీ కన్వీనర్ఆవుట రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ముగింపు సందర్భంగా పెద్ద గడియారం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీవో అశోక్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మెమోడరం ఇవ్వడం జరిగింది. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పోరాట సాధన కమిటీ ఆధ్వర్యంలో 5వ రోజు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగిందని అన్నారు. గతంలో లాటరీ ద్వారా గుర్తించిన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల లిస్టు ఇవ్వాలని చెప్పేసి డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర కనీసం వసతులు కల్పించే విధంగా. చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. నల్లగొండ పట్టణంలో 2017 సంవత్సరంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం జరిగింది. 2023లో వార్డుల వారిగా లాటరీ పద్ధతి ద్వారా లబ్ధిదారులు గుర్తించి నేటి వరకు వారికి ఇల్లు అప్పగించకపోవడం చాలా బాధాకరమని తెలియజేశారు.

### లాటరీలో ఎంపికైన లబ్ధిదారులకే ఇస్తాం : ఆర్డీవో హామీ

ఆర్డిఓ అశోక్ రెడ్డి మాట్లాడుతూ. స్థానిక ఎమ్మెల్యే రోడ్డు భవనాల సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచనలతో గతంలో లాటరీ ద్వారా వెళ్లిన వారికి ఇవ్వమని వారు చెప్పడం జరిగిందని తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు ఆరు విభాగాలుగా విభజించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర పనులు అప్పజెప్పి అక్కడ పనులు చేయిస్తున్నామని. ఆర్డీవో చెప్పడం జరిగింది. ఇప్పటికే మంత్రి సహకారంతో డబల్ బెడ్ రూమ్




ఇండ్ల దగ్గర రోడ్లు వేయడం డ్రైనేజీ నిర్మాణం చేయడం మంచినీళ్ల సౌకర్యం కల్పించడం. కొరకు ప్రత్యేకమైన నిధులు మంత్రి ఏర్పాటు చేస్తానని చెప్పేసి ఆ పనులు నిర్వహించడం జరుగు తుంది. అక్కడికి వచ్చిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులందరికి కూడా ఆర్డిఓ హామీ ఇవ్వడం జరిగింది. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పోరాటసాధన కమిటీ తరఫున నుండి మంత్రి వెంకట్ రెడ్డి కి ఆర్డిఓ కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా జిల్లా కన్వీనర్ దండంపెల్లి సరోజ, రైతు సంఘం జిల్లా నాయకుడు, పిన్నపురెడ్డి. మధుసూదన్ రెడ్డి, ఊట్కూరు. మధుసూదన్ రెడ్డి, వెంకటయ్య, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు. ఎస్ కె లతీఫ్ ఎండి



సుల్తాన్ భాయ్. ఎండి నగీనా ఫాతిమా బేగం. కల్లూరి లక్ష్మి ప్రభాకర్ బిక్షమయ్య రవీంద్రమ్మ రేణుక సుజాత తదితరులు పాల్గొన్నారు.

### 5వ రోజు పలు సంఘాల మద్దతు

లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే స్వాధీన పరచాలని జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 5వరోజు కొనసాగాయి. ఈ దీక్షలకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఊట్కూరు మధుసూదన్ రెడ్డి, తెలంగాణ బిల్డింగ్ అధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సలివోజు సైదాచారి పాల్గొని మాట్లాడుతూ.. జీవనోపాధి కోసం నల్గొండ పట్టణానికి వలస వచ్చి అద్దె ఇంట్లో నివాసం ఉంటూ ఇబ్బందులు పడుతున్న పేదలకు గత ప్రభుత్వం నల్గొండ పట్టణంలో 552 ఇండ్లు నిర్మాణం చేసి లాటరీ ద్వారా ఎంపిక చేసి పంపిణీ చేయకపోవడం అన్యాయమని అన్నారు. వెంటనే వారికి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు మీ పోరాటానికి ప్రజాసంఘాలు సంపూర్ణ మద్దతు ఉంటాయని తెలిపారు.

# జనవరి 19న మాదిగల మహాగర్జన సభను జయప్రదం చేయండి

**దేవరకొండ, జనవరి 10 (వార్త వేదిక సూర్య):** ఎమ్మార్పీఎస్ టీజీ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ తలపెట్టిన మాదిగల మహా గర్జన సభ జనవరి 19న ఇందిరా పార్కులో జరిగేటటువంటి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ పోత్తేం సహదేవుడు మాదిగ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య మాదిగ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదిగొండ ఎల్లేష్ మాదిగ హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల మహా గర్జన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా అనేక పోరాటాలు నిర్వహించాం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ తుది దశకు చేరింది ఉద్యమంలో భాగంగా అమరులైన మాదిగలకు జోహార్లు తెలిపారు 2024 ఆగస్టు 1న ఏడుగురు జడ్జీల సమక్షంలో సుప్రీంకోర్టు ధర్మసనం ఎస్సీ వర్గీకరణ న్యాయమైనదని రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు చరిత్రక ఘటం అని వారు అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తరితగతిన ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని వారు కోరినారు



నిండు అసెంబ్లీలో మాదిగలది న్యాయమైన డిమాండ్ వాళ్ళ కళ్ళల్లో ఆనందం చూడాలి వాళ్ళు పండగ చేసుకోవాలని ఎస్సీ వర్గీకరణ దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని ప్రకటించారు. ఇచ్చిన మాట తప్పకుండా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు జనవరి 19న ఇందిరా పార్కులో జరగబోయే మాదిగల మహా గర్జన సభకు దేవరకొండ నియోజకవర్గం నుంచి వేలాదిగా మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు నల్గొండ జిల్లా కార్యదర్శి ఆరెకంటి ఏసయ్య దేవరకొండ నియోజకవర్గం కన్వీనర్ ఎర్ర యాదగిరి ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గ అధికార ప్రతినిధి అందుగుల సీతయ్య మాతంగి శ్రీను దేవరకొండ పట్టణ నాయకులు పొట్ట ప్రభు కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు అనేపాక సంజీవ గుడిపల్లి మండల అధ్యక్షులు వంశీ పీఏ పల్లి మండల అధికార ప్రతినిధి గండు సుధాకర్ వస్కుల లక్ష్మయ్య ఎమ్మార్పీఎస్ యువసేన నాయకులు ముత్యాలు వస్కుల ముత్యాలు దున్న ముత్యాలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లోనే ఆశాలకు 18వేల కనీస వేతనం అమలు చేయాలి

### లేదంటే ఆశాల పోరాటం ఉధృతం చేస్తాం

### అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేలు మంత్రులు ఆశాల గురించి మాట్లాడాలి.

### సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

**నల్లగొండ టౌన్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ 18 వేల ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని పీఫ్, ఈ ఎస్ ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని లేదంటే ఆశాలు ఉధృత పోరాటాలకు సిద్ధమవుతారని, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ ఎమ్మెల్యే రోడ్లు భవనాలు మరియు సినిమా ట్రో గ్రఫి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, ఆశాల వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కనీస వేతనం 18వేలు పెంచుతామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశల సమస్యలు




పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు నాయకత్వం లో ఆరోగ్యశాఖ మంత్రి, రాష్ట్ర ఉన్నత అధికారులకు ఎమ్మెల్యేలకు,మంత్రులకు, అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. అందుకోసమే పోరాటాన్ని చేస్తున్నామని అన్నారు. ఎన్ హెచ్ ఎం స్కీం లో భాగంగా గత 19 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశ వర్కర్లు పనిచేస్తున్నారు, వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు, రాత్రనకా పగలనకా ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరం ప్రజల ఆరోగ్య సేవలు అందిస్తూ డెలివరీల సందర్భంగా రెండు మూడు రోజులు కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద ఉంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశాలను ఎట్టి చేయించుకుంటుందని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులు మాత్రం అమలు చేయలేదని దీనివల్ల తెలంగాణలతోపాటు దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనాకాలంలో ఆశల శ్రమను గుర్తించిన వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆశా వర్కర్లు గ్లోబల్ లీడర్స్ అని ఆశాలకు అవార్డును ప్రకటించింది.కానీ మన కేంద్ర ప్రభుత్వం నేటికీ ఆశల శ్రమను గుర్తించడానికి సిద్ధపడట్లేదు పైగా ఎన్ హెచ్ ఎం స్కీంకు బడ్జెట్ ను తగ్గిస్తుంది, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు లేకుండా చేసి కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, భీమగాని గణేష్, ఆశ యూనియన్ నాయకులు టీ పార్వతమ్మ, టీ కల్పన, బి మల్లేశ్వరి, కే స్వర్ణ ,ఎర్ర సౌజన్య ,సిహెచ్ వజ్రమ్మ విజయ కుమారి, పి ప్రేమలత, పి రాధ, సిహెచ్ వీరభద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా

**నల్లగొండ టౌన్,జనవరి 10 (వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం యూత్ డిక్లరేషన్లో పేర్కొన్న విధంగా నిరుద్యోగ భృతి ఇవ్వాలని ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని మరియు ప్రభుత్వ ఉద్యోగుల వయస్సు పెంపు ప్రతిపాదనను ఉపసంహరించుకోవా లని డిమాండ్ చేస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా యూత్ డిక్లరేషన్ లో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి , ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించడం జరిగింది కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరమైనా ఇప్పటివరకు నిరుద్యోగ భృతి ఊసే లేకుండా పోయింది ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ ల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసింది. ప్రభుత్వం కొత్తగా ప్రభుత్వ ఉద్యోగుల వయస్సు పెంపు ఆలోచన చేస్తుంది. దీనివలన నిరుద్యోగం మరింత పెరిగే అవకాశం ఉంది. గత 11 సంవత్సరాలుగా ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఎదురు




చూస్తుంటే మళ్ళీ ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల వయసు పెంచడం అంటే నిరుద్యోగులకు మొండి చేయి చూపడమే అన్నారు. ప్రభుత్వం ఏదైతే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓకి వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వడ్డగాని మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్ నాయకులు పాలాది కార్తీక్ , కర్లపూడి రాము , గోగు నవదీప్, కళ్యాణ్, ఎండి షరీఫ్, మాదాసు రావణ్, సందీప్, యశ్వంత్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**నల్లగొండ టౌన్, జనవరి 10 (వార్త వేదిక సూర్య):** నార్కెట్పల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండలానికి చెందిన 50 మంది కి మంజూర్కెన కల్యాణ లక్ష్మీ & షాది ముబారక్ చెక్కులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లబ్దిదారులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# పలువురి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

**నల్లగొండ టౌన్, జనవరి 10 (వార్త వేదిక సూర్య):** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని బాబసాహెబ్ గూడెంకి చెందిన వంటేపాక లక్ష్మయ్య రిట్కెర్డ్ ఎస్ఐ ఆనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను



ఓదార్చారు..అనంతరం కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన ఆలకుంట్ల నారయణ అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ టౌన్, జనవరి 10 (వార్త వేదిక సూర్య):**

చిట్యాల మండల కేంద్రంలోని ఎం ఎన్ ఆర్ పంక్షన్ హల్లో శుక్రవారం మండలానికి సంబంధించిన 35 మందికి మంజూర్కెన కల్యాణ లక్ష్మీ & షాది ముబారక్ చెక్కులను



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లబ్దిదారులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో డి సి సి బి వైస్ చైర్మన్ ఎసిరెడ్డి దయాకర్ రెడ్డి, చిట్యాల మున్సిపాలిటీ చ్కెర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చ్కెర్మన్ నర్రా వినోద - మోహన్ రెడ్డి, అధికారులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతి నిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల ప్రాంగణాలే... రంగుల హరివిల్లు

### ఎస్టీ కాలనీ శేషమ్మ గూడెంలో సంక్రాంతి పండుగ శోభ

### ఆకట్టుకున్న రంగవల్లులు

**నల్లగొండ టౌన్, జనవరి 10 (వార్త వేదిక సూర్య):**

సంక్రాంతి పండుగ సందర్భంగా ఎస్టీ కాలనీ శేషమ్మ గూడెం ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో.. విద్యార్థినిలు నేలపై హరివిల్లును తలపించే రంగులతో... అందమైన రంగవల్లులు వేశారు. పాఠశాల ప్రాంగణాలను ముత్యాల ముగ్గుల లోగిళ్లుగా మార్చేశారు. తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా... భోగి మంటలు, గొబ్బెమ్మలు, హరిదాసు



చిత్రాలు, గంగిరెద్దులు లాంటి...అందమైన రంగవల్లులు తీర్చిదిద్దారు.

వీటితో పాటు మరికొందరు విద్యార్థినిలు సందేశాత్మక ముగ్గులు వేసి తమ ప్రత్యేకత చాటుకున్నారు.ఈ కార్యక్రమం లో జి.మౌనిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు,ఆర్ చంద్రకళ అంగన్వాడీ ఉపాధ్యాయురాలు, పేరం సాలమ్మ, పేరం యాదమ్మ, పేరం రేణుక, నకిరేకంటి ఎల్లమ్మ, విద్యార్దులు ప్రణీత్, ప్రదీప్,ముస్కాన్, అజ్మల్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# ఆర్గానిక్ ప్రాడక్ట్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ జనవరి 10(వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణ పరిధిలోని శ్రీ షిర్డీ సాయి బాబా ఆలయ ప్రాంగణంలో శుక్రవారం నాడు లోకసాని పద్మ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్గానిక్ ప్రాడక్ట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ & ఫార్మర్ వెల్ఫేర్ చైర్మన్ కోదండ రెడ్డి తో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. లోకాసాని పద్మ రెడ్డి కుంకుడు కాయలు మరియు ఇతర ప్రకృతి ఉత్పత్తులతో తయారుచేసిన షాంపూ డిష్ వాషర్,ఫ్లోరో క్లీనర్, హ్యాండ్ వాష్ మరియు వ్యవసాయము నకు ఫెర్టిలైజర్, పెస్టిసైడ్ మరియు ఫంగిసైడ్ తయారు చేయడం అభినందనీయం అన్నారు.



పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా ఎదుల నుంచి డిండి ప్రాజెక్టు నీటిని తీసుకురావడం కోసం మంత్రి వర్గం ఆమోదించింది అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు రైతులను ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ, రైతాంగాన్ని కావాల్సిన పెట్టుబడి సహాయాన్ని సంక్రాంతి పండుగ నాటికి అర్హులైన వారందరికీ ఎకరాకు 6000 రూపాయల చొప్పున రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయబోతున్నారు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ %డ% ఫార్మర్ వెల్ఫేర్ చైర్మన్ కోదండ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ఇంజనీరింగ్ ల సంఘం అధ్యక్షులు శ్యామ్ ప్రసాద్ రెడ్డి, దామోదర్ రెడ్డి,వ్యవసాయ కమిషన్ సభ్యులు %ఖుఎచీ% రెడ్డి, సీనియర్ నాయకులు కర్నాటి లింగా రెడ్డి,బ్రహ్మ శ్రీ సూర్య నాయరణ స్వామి,అధ్యక్షులు శ్రవణ్ , కోశాధికారి కర్నాటి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్టీసి బస్సు ప్రారంభోత్సవంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**దేవరకొండ,జనవరి 10 (వార్త వేదిక సూర్య):** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం దేవర కొండ పట్టణంలోని ఆర్టీసి డిపో ప్రాంగణంలో ఆర్టీసీ అధికా రులు ఏర్పాటు చేసిన నూతన ఆర్టీసీ బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,ఆర్టీసి బస్సును ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.. అనంతరం యాపల బాయి తండా గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించినందుకు గ్రామస్తులు రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ కి స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ కి కృతజ్ఞతలు తెలిపడం జరిగింది.

ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ: ప్రయాణికులు ఆర్టీసి బస్సును అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,మాజి జడ్పీటీసీలు మారుపాకుల అరుణ సురేష్ గౌడ్,మాజి ఎంపీపీ గోవింద్ యాదవ్, సీనియర్ నాయకులు శీరందస్ కృష్ణయ్య,యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,ప్రధాన కార్యదర్శి రమేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి రాథోడ్, డిప్యూటీ RM శివ శంకర్, అసిస్టెంట్ మేనేజర్ సైదులు, అసిస్టెంట్ మెకానిక్ కృష్ణయ్య,గ్రామ నాయకులు నాగేశ్వర్ రావు, మకట్ లాల్,పాప నాయక్ యువ నాయకులు బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు

**నల్లగొండ టౌన్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** మర్రిగూడ మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా విద్యార్థిని విద్యా ర్థులు ఉపాధ్యాయులు ముందస్తుగా సంక్రాంతి వేడు కలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. చిన్నారులు హరిదాసు వేషాధారణలతో, కీర్తనలతో అలరించారు. విద్యార్థుల తోటి పేపర్ కైట్ తయారు చేయించారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యా ర్థినిలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సంద ర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరామ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో క్రాంతిని నింపాలని, విద్యార్థులు కొత్త ఉత్సాహంతో లక్ష్యాలను సాధించే విధంగా కృషి చేయాలని, విద్యార్థులు గాలిపటాలు ఎగరవేసేటప్పుడు తగు జాగ్ర త్తలు తీసుకోవాలని, ముఖ్యంగా చైనా మాంజాను



వాడరాదని, సామాన్య ప్రజానీకానికి ఏలాంటి హాని కలిగించకుండా చూసుకోవాలని, ముఖ్యంగా పర్యా వరణం కాలుష్యం కాకుండా విద్యార్థులు పేపర్ కైట్లు తయారు చేసుకుని ఎగురవేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సికిందర్,ఫరంగీ, వెంకటయ్య,కొండ శ్రీనివాస్, మంజులత, స్వరూపరాణి, మీనా,అమీనా, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మల్లమ్మ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## చల్లమాల శ్రీనయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జనవరి 10 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం డిండి(గుండ్ల పల్లి)మండల పరిధిలోని చెర్కుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ చల్లమాల శ్రీనయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని శుక్రవారం నాడు డిండి మండల పరిధిలోని చెర్కుపల్లి వారి స్వగృహంలో చల్లమాల శ్రీనయ్య గారి భౌతిక కాయాన్ని నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్,మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూం నాగార్జున రెడ్డి, సమిత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాల్ రెడ్డి, లక్ష్మమ్మ, కొర్ర రవి,రామ చంద్ర, బద్దెల శ్రీనివాస్ యాదవ్, లక్మి తిరుపతి నాయక్, మాజీ ఎంపీపీ గోవింద్ యాదవ్, సిపిఐ నాయకులు శైలేష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డమిది సాయి,గోపాల్ నాయక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ జనవరి 10, (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు కొండమల్లెపల్లి మండల పరిధిలోని వర్ధమోనిగూడెం పీల్యా తండా గ్రామాల్లో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,స్వామి వారిని దర్శించుకొని వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే బాలు నాయక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, PACs కొండమల్లేపల్లి చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజి ఎంపీపీలు రేఖ శ్రీధర్ రెడ్డి,మేకల శ్రీనివాస్ యాదవ్,గోవింద్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజి PACs కొండమల్లేపల్లి వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్,మాజి జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి,మార్కెట్ కమిటీ







డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ్య నాయక్, కొండమల్లేపల్లి మాజి సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, కోట్ల జగదీష్, పాక అనిల్ కుమార్, వర్ధమాని గూడెం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వేంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

### బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జనవరి 10 (వార్త వేదిక సూర్య):** ప్రతి ఒక్కరు వేంకటే శ్వర స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర





కుమార్ అన్నారు. శుక్రవారం కొండమల్లెపల్లి మండలం పిల్య తండాలో కళ్యాణ వేంకటేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ని సన్మానించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్,యువజన విభాగం అధ్యక్షులు రమావత్ తులిసిరామ్, పిల్లి పరమేష్ యాదవ్, నేనావత్ శంకర్ నాయక్, రావుల వెంకటేశ్వర్లు, రమావత్ దిప్ల నాయక్,బషీర్,సురేష్, కృష్ణ,రమేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సాయి వర్షిత్

### - అభినందించిన ఎమ్మార్వో, ప్రధానోపాధ్యాయుడు

**దేవరకొండ జనవరి 10 న్యూస్ (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి 9వ తరగతి చదువుతున్న భూతరాజు సాయి వర్షిత్ రాష్ట్ర స్థాయిలో మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో జరిగిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు సేంద్రీయ వ్యవసాయం అనే అంశంపై ప్రతిభ కనపరచడం జరిగింది.

ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండల విద్యాధికారి ఆర్ నాగేశ్వరరావు విద్యార్థిని అభినం దిస్తూ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మరిన్ని అంశాలపై ప్రతిభ కనబరిచి పాఠశాల కీర్తి ప్రతిష్టలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఊరపాక మల్లమ్మ ,బుషిపాక కృష్ణయ్యల మృతి బాధాకరం : ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి

**నాంపల్లి మండలం,జనవరి 10 (వార్త వేదిక సూర్య):** నాంపల్లి మండలం స్వాములవారి లింగోటం గ్రామానికి చెందినఊరపాక మల్లమ్మ,బుషిపాక కృష్ణయ్య అనారోగ్యంతో మరణించారు అనే విషయం తెలుసుకున్న నాంపల్లి మండల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గారు మరియు ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి గారు లింగోటం గ్రామానికీ చేరుకొని ఇరువురి పార్థివ దేహాలకు పూల మాల వేసి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంత్యక్రి యల కొరకు ఇరు కుటుంబాలకు చెరో 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. వీరితో పాటు మాజీ ఎంపీటీసీ బెక్కం రమేష్,గడ్డి పుల్లయ్య,మరగోని యాదయ్య, కడారి శ్రీను,దుబ్బ ముత్తయ్య,కొమ్ము రామస్వామి,దుబ్బ పెద్ద యాదయ్య, తదితరులు ఉన్నారు.







# ఉజ్జిని దౌపతమ్మ మృతి బాధాకరం

### - దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జనవరి 10 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలం గడియగౌరారం గ్రామానికి చెందిన ఉజ్జిని దౌపతమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం గడియగౌరారం గ్రామంలో దౌపతమ్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం దౌపతమ్మ కుటుంబ సభ్యులకు మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌపతమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు. దౌపతమ్మ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉజ్జినిసాగర్‌రావు, ఉజ్జిని రఘురాం రావు,రమావత్ తులిసిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# దంతం అలివేలు సంజీవరెడ్డిని పరామర్శించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి

**దేవరకొండ జనవరి 10 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండల పరిదిలో వింజమూర్ గ్రామంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డిని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పరామర్శించారు. దొంతం



సంజీవరెడ్డి తల్లి దొంతం బుచ్చమ్మ కొద్దిరోజుల క్రితం స్వర్గస్థులైనారు. ఈ విషయం తెలుసుకున్న గుత్తా సుఖేందర్ రెడ్డి నేడు వారి నివాసానికి వెళ్లి బుచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# సంజీవిని హైస్కూల్లో ఘనంగా సంక్రాంతి రంగోలి సంబరాలు

**దేవరకొండ జనవరి 10 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడిచర్లపల్లి గ్రామపంచాయతీలో సంజీవని హై స్కూల్ లో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన రంగోలి పోటీల్లో చిన్నారులు శుక్రవారం నాడు ఉత్సాహంగా





పాల్గొన్నారు. చిన్నారులు వేసిన ముగ్గులు వీక్షకులను ఎంతగానో ఆకర్షించాయి. అలాగే పోటీల్లో పాల్గొని గెలిచిన విద్యార్థులకు సంజీవని స్కూల్ ప్రిన్సిపాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫాదర్ జయ రాజ్ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు అలాగే ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫాదర్ రాజా గారు అలాగే ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# సాయి సిద్ధార్థ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**దేవరకొండ జనవరి 10 న్యూస్, (వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల సాయి సిద్ధార్థ పాఠశాల నందు శుక్రవారం రోజున ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పర్వదినం యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. అనం






తరం విద్యార్థులకు పాఠశాల యందు ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించినారు. తదనంతరం ముగ్గుల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ కలసి భోగి మంటలు వేశారు. భోగి మంటలు వేస్తూ చుట్టూ విద్యార్థులు నిలబడి సంక్రాంతి పాటలకి డ్యాన్సులు వేస్తూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి రాజశేఖర్రావు ఉపాధ్యాయులు రాజు, ప్రసాద్, రమేష్, రాణి, రేఖ, సఫియా, శశిరేఖ, మమత, తదితర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్డును బాగు చేయండి సారూ..!

**నల్లగొండ టౌన్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** తిప్పర్తి మండలంలోని తానేదార్ పల్లి గ్రామం శివారులోని ముత్యాలమ్మ చెరువు కట్ట కింద నీరు రోడ్డుపై నుంచి ప్రవహిస్తుంది. దీంతో రోడ్డు పై మట్టి కొట్టుకుపోయింది, అటుగా పొలాలకు వెళ్లే రైతులు తరుచూ ప్రమాదానికి గురౌతున్నారు. అధికారులు రొడ్డును బాగు చేయాలని రైతులు కోరుతున్నారు.





# 'డాకు మహారాజ్' చిత్రం అద్భుతంగా ఉంటుంది

**వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్న నందమూరి బాలకృష్ణ ఈ సంక్రాంతికి 'డాకు మహారాజ్' చిత్రంతో అలరించనున్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికలు. సంక్రాంతి కానుకగా జనవరి 12న 'డాకు మహారాజ్' చిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయిక ప్రగ్యా జైస్వాల్, సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.**

- ప్రగ్యా జైస్వాల్

**మీ సినీ ప్రయాణం ఎలా సాగుతోంది?**

2015 లో తెలుగులో నా సినీ ప్రయాణం మొదలైంది. ఈ ప్రయాణంలో ఎందరో ప్రముఖ నటీనటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులతో కలిసి పని చేసి, సినిమా గురించి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. పలు మంచి సినిమాల్లో భాగమయ్యాను. మరిన్ని మంచి సినిమాలతో అలరించడానికి ప్రయత్నిస్తున్నాను.

**అఖండ, డాకు మహారాజ్, అఖండ-2.. బాలకృష్ణతో వరుస సినిమాలు చేయడం ఎలా ఉంది?**

బాలకృష్ణ తో వరుసగా సినిమా చేసే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నాను. కోవిడ్ సమయంలో ఎవరూ పెద్దగా సినిమా చేయలేదు. అలాంటి సమయంలో బోయపాటి శ్రీను అఖండ కథ చెప్పి, అంత గొప్ప సినిమాలో నన్ను భాగం చేశారు. ఆ సినిమా ఘన విజయం సాధించి, నా సినీ కెరీర్ ని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు డాకు మహారాజ్ లాంటి మరో మంచి సినిమాలో బాలకృష్ణతో కలిసి నటించడం సంతోషంగా ఉంది. డాకు మహారాజ్ కూడా ఘన విజయం సాధిస్తుందని, ఈ చిత్రంలోని నా పాత్రను ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్ముతున్నాను.

డాకు మహారాజ్ లో మీ పాత్ర ఎలా ఉంటుంది?

ఇందులో నేను కావేరి పాత్ర పోషించాను. నటనకు ఆస్కారమున్న మంచి పాత్ర ఇది. డీ గ్లామరస్ రోల్ చేశాను. నేను ఇప్పటివరకు పోషించిన పాత్రలకు భిన్నంగా ఉంటుంది. కావేరి పాత్రను బాబీ డిజైన్ చేసిన తీరు బాగుంది. ఈ పాత్ర నాకు నటిగా ఛాలెంజింగ్ గా అనిపించింది. కావేరి పాత్రతో పాటు ఈ సినిమాలోని ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది.

**దర్శకుడు బాబీ గురించి?**

బాబీ నాకు ఎప్పటి నుంచో తెలుసు. ఆయన దర్శకత్వంలో నటించే అవకాశం ఇంత కాలానికి వచ్చింది. బాబీ అద్భుతమైన దర్శకుడు. మంచి మనిషి. సెట్స్ లో చాలా కూల్ గా ఉంటారు. నటీనటులను ఒత్తిడికి గురి చేయకుండా, వారి పనిని తేలిక చేసి, మంచి నటనను రాబట్టుకుంటారు. బాబీ కథ చెప్పినప్పుడే ఇది మంచి చిత్రం అవుతుందని నమ్మాను. నేను ఊహించిన దానికంటే గొప్పగా ఈ చిత్రాన్ని రూపొందించారు. బాలకృష్ణని సినిమాలో చాలా కొత్తగా చూపించారు. విజువల్స్ కూడా అద్భుతంగా ఉంటాయి.

**బాలకృష్ణ గురించి?**

బాలకృష్ణకి సినీ పరిశ్రమలో ఎంతో అనుభవం ఉన్నప్పటికీ, ఇంకా కొత్తగా నేర్చుకోవడానికి ప్రయత్నిస్తూనే ఉంటారు. తనలో తాను స్ఫూర్తి నింపుకోవడమే కాకుండా, ఇతరులలోనూ ఆ స్ఫూర్తి నింపుతూ ఉంటారు.
సెట్స్ లో బాలకృష్ణ అందరితో ఎంతో సరదాగా ఉంటారు. సినిమాకి సంబంధించిన ఎన్నో విషయాలు ఆయన నుంచి నేర్చుకోవచ్చు. ఒక్కసారి కెమెరా ముందుకు వచ్చారంటే, నటుడిగా దర్శకుడికి ఏం కావాలంటే అది నూటికి నూరు శాతం ఇస్తారు.

## మహేష్‌బాబు విడుదల చేసిన 'గాంధీ తాత చెట్టు' ట్రైలర్



దర్శకుడిగా ప్రపంచస్థాయి గుర్తింపు సాధించిన ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'గాంధీ తాత చెట్టు'. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి శ్రీమతి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది. ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి కూడా పురస్కారం పొందారు. జనవరి 24న చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను సూపర్‌స్టార్, ప్రిన్స్ మహేష్‌బాబు తన సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. "గాంధీ తాత చెట్టు ట్రైలర్ విడుదల చేయడం సంతోషంగా ఉంది. అందరి మనసులను హత్తుకునే సినిమాలా ఇది అనిపిస్తుంది. సుకృతికి మరియు ఈ సినిమా టీమ్ అందరికి నా అభినందనలు" అంటూ ప్రిన్స్ మహేష్‌బాబు తన ట్విట్టర్‌లో పోస్ట్ చేశాడు. ట్రైలర్ చూస్తుంటే "గాంధీ పేరు పెట్టుకున్న ఓ అమ్మాయి.. ఆయన బాటను, సిద్దాంతాలను అనుసరిస్తూ, తన తాతకు ఇష్టమైన చెట్టును, తన ఊరును ఎలా రక్షించుకుంది అనే కథాంశంతో సినిమా తెరకెక్కినట్లుగా తెలుస్తుంది. గాంధీగా సుకుమార్, కుమార్తె సుకృతి వేణి ఈ సినిమాలో నటించారు. ట్రైలర్ అందరి హృదయాలకు హత్తుకునే విధంగా ఉంది" అనిపిస్తుంది. ఈ సందర్భంగా ట్రైలర్ విడుదల చేసిన సూపర్‌స్టార్ మహేష్‌బాబుకు నిర్మాతలు, దర్శకురాలు, చిత్ర సమర్పకురాలు తబితా సుకుమార్ తమ కృతజ్ఞతలు తెలియజేస్తారు.

## "డ్రింకర్ సాయి"కి మారుతి ప్రశంసలు

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందించారు. గత నెల 27న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన "డ్రింకర్ సాయి" సినిమా సక్సెస్ ఫుల్ గా ప్రదర్శితమవుతోంది. తాజాగా "డ్రింకర్ సాయి" సినిమా స్పెషల్ షోను సక్సెస్ ఫుల్ డైరెక్టర్ మారుతి, యంగ్ డైరెక్టర్ అర్జున్ జంధ్యాల, నటుడు మహేశ్ ఆచంట చూశారు. అనంతరం దర్శకుడు మారుతి మాట్లాడుతూ - డైరెక్టర్ కిరణ్ అసోసియేట్ గా నాతో ఈ రోజుల్లో సినిమాకు వర్క్ చేశారు. డ్రింకర్ సాయి సినిమా చాలా బాగా రూపొందించాడు. టైటిల్ చూసి నెగిటివ్ గా ఫీలవుతారు గానీ మంచి కాన్సెప్ట్ తో చేసిన చిత్రమిది. చివరి 20 నిమిషాలు మూవీ చాలా బాగుంది. హీరో ధర్మకు బ్రైట్ ఫ్యూచర్ ఉంది. అతని నటనలో మెచ్యూరిటీ కనిపించింది అన్నారు.






## బీజేఎంసీలో కొత్వాల్‌గూడలో నిర్మిస్తున్న సీసీ రోడ్డును పరిశీలించిన కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థలో సాలీడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రిసోర్స్ పార్క్ కొత్వాల్ గూడలో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ పనులను కార్పోరేషన్ కమీషనర్ బి.శరత్ చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ లో సాలీడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ రిసోర్స్ పార్క్ ను కొత్వాల్ గూడలో నిర్మిస్తున్న నేపథ్యంలో ప్రయాణాలు నిర్వహించే క్రమంలో ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డును నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, ఏఈఈ ఆర్.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని విమర్శిస్తే ఊరుకునేది లేదు

**సుద్దాల కాంగ్రెస్ పార్టీ మాజీ కో ఆప్షన్ నెంబర్ దంతురి మల్లయ్య గౌడ్ హెచ్చరిక**



**గుండాల జనవరి 10 (వార్త వేదిక సూర్య):** అలెరు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ని విమర్శించే స్థాయి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి లేదని సుద్దాల కాంగ్రెస్ పార్టీ మాజీ కో ఆప్షన్ నెంబర్ దంతురి మల్లయ్య గౌడ్ అన్నారు. శనివారం సుద్దాల గ్రామంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా పనిచేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అనేక ఆటుపోట్లను,ఎదురు దెబ్బలను తట్టుకొని రాజకీయాలలో పైకి ఎదిగారాని చెప్పారు.బీర్ల ఐలయ్య మీద అసమర్థ ఆరోపణలు చేస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు.అసెంబ్లీ ప్రజల మనిషిగా పార్లమెంటులో ప్రజల గొంతు వినిపిస్తూ ఆలేరు నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాడుతున్న వ్యక్తిని విమర్శిస్తే తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## శాంటినోస్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్ వార్త వేదిక సూర్య జనవరి 10:** మీర్పేట్ శాంటినోస్ గ్లోబల్ స్కూల్ లోని ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు . అనంతరం అక్కడ ఉన్న చిన్న పిల్లలకు డ్యాన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్త రత్న కుమారి, మర్థ లకృతి, మర్త రిశ్విత్, స్థానిక ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు ఉన్నారు.



## ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన అందరికీ అందే విధంగా కృషి చేయాలి : ఎమ్మెల్యే యశశ్వినీ ఝాన్సీ రెడ్డి

**పాలకుర్తి నియోజకవర్గం, వార్తా వేదిక సూర్య, జనవరి:10:**
నేడు పాలకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తొర్రూరు మండల మరియు పట్టణ ముఖ్యనాయకులతో మరియు మండలంలోని, వివిధ గ్రామాపార్టీ అధ్యక్షులతో కలిసి మండల స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్ని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసినా పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశశ్వినీ ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డీ మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని అన్నారు,పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే విధంగా కార్యకర్తల ప్రోత్సహించాలని,పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు,కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలనీ తెలిపారు,ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి అందరికీ అవగాహన కల్పించాలని కోరారు, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకొని పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొన్న బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

**దేవరకొండ, జనవరి 10 (వార్త వేదిక సూర్య):**
వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం నాడు కొండమల్లెపల్లి మండల పరిధిలోని వర్ధమాన గూడెం పీల్యా తండా గ్రామాల్లో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,స్వామి వారిని దర్శించుకొని వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్







నాయక్ . అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతర అలయ కమిటి సభ్యులు గుడికి రోడ్డు మార్గం కావాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జై రామ్ గురుస్వామి ఎస్సీ ఎస్టి కార్పొరేషన్ మెంబర్ నేనవత్ రాంబాబు నాయక్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు దేవరకొండ PACS చైర్మన్ పల్ల ప్రవీణ్ రెడ్డి బి ఆర్ ఎస్ కొండ మల్లేపల్లి మండల అద్యక్షులు రామవత్ దస్రు నాయక్ మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్ అజ్మపురం మాజీ సర్పంచ్ ఇరిగి దిండ్ల రామకృష్ణ. శంకర్ నాయక్.మేకల అంజనేయులు బి ఆర్ ఎస్ పెండ్లి పాకల నాయకులు రాంబాబు యాదవ్. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఆర్కే పురం అష్టలక్ష్మి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు

**రామకృష్ణాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దీప సురేఖ భాస్కర్ రెడ్డి**

**ఎల్ బి నగర్, (వార్త వేదిక సూర్య) :**
శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణ పురం డివిజన్ అష్టలక్ష్మి దేవాలయం మరియు సౌభాగ్యపురం కాలనీ లోని వెంకటేశ్వర స్వామి ఆలయం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రామకృష్ణ పురం డివిజన్ మాజీ కార్పొరేటర్ GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రామకృష్ణ పురం కంటెస్టెడ్ కార్పొరేటర్ పున్న నిర్మల గణేష్ నేత, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి, పిట్ట సుమతి హరినాద్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి పుష్పలత మధుసూదన్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ గుప్తా, సౌభాగ్యపురం కాలనీ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, సెక్రటరీ నరసింహారెడ్డి,జగన్నాథం మరియు తదితరులు పాల్గొన్నారు

## మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**నల్లగొండ టౌన్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ నార్కట్ పల్లి మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య జన్మదినం సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బింగి కొండయ్య ,తొండలవాయి గ్రామ సీనియర్ నాయకులు. సాదిక్,బింగి మహేష్ ,చింత శివ శంకర్, చింత విజయకుమార్, చింత సైదులు పాల్, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**